ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 23, 2007

1వ శా. ప. II స. వాల్యూం -- II నంబరు --5

శక సంవత్సరము - 1929, శ్రావణం - 1

**MONDAY, THE 23rd JULY, 2007**

**1 L.C. II S. VOL-- II No. - 5**

**1 - Sravan, 1929 - S.E.**

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పాలడుగు వెంకటరావు |
| | | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీమతి పుల్లా పద్మావతి |
| | | శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి.సుశీల |

--------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )
(రెండవ సమావేశము : ఐదవ రోజు )
**సోమవారము, జూలై 23, 2007**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

&&&&&&&&&&

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** ప్రభుత్వ తీర్మానము

తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

**3.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**4.** ప్రకటన

ఓబుళాపురం ఇనుప ఖనిజ గనుల ప్రాంతంలో ఎం.ఎల్.సి.ల అరెస్టు మరియు విడుదల

**5.** అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల అంశము

  **1.** రాష్ట్రంలోని రైతులకు **3** శాతం వడ్డీకి (పావలా వడ్డీకి) ఋణ సదుపాయం కల్పించే అంశం గురించి

  **2.** ఎం.పి.టి.సి. అసోసియేషన్ డిమాండ్స్ గురించి

**6.** సభాసమక్షంలో ఉంచబడిన పత్రము

---------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. CHAIRMAN : Now, Question Hour.

శ్రీ డి . వీరభద్ర రావు ః ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చామండీ . ఆంధ్ర పోలీసులు ...........

MR. CHAIRMAN : I have received your Adjournment Motion. I am not allowing it. I have already disallowed it.

శ్రీ డి . వీరభద్ర రావు ః ఎందుకు ఎలౌ చేయాలో మేము చెబుతాము .

MR. CHAIRMAN : Then I will take it up after Question Hour. According to our rules, the first hour is the Question Hour. So, sorry, I will not take it now. I can do that only after Question Hour.

శ్రీ పి . నాగేశ్వర రావు ః సార్, ఓబుళాపురం మైనింగ్ దగ్గర ..........

MR. CHAIRMAN : Nageswara Rao Garu, I have already given a ruling on Question Hour.

SRI P NAGESWARA RAO : Sir, I am for Question Hour.

శ్రీ డి . వీరభద్ర రావు ః ఇది ఎంఎల్ఏలు, ఎంఎల్సిలకు సంబంధించిన అంశం సార్ .

మిస్టర్ ఛైర్మన్ ః ఈ హౌస్‌లో ఒక పద్ధతి ప్రకారం పోదాము . క్వశ్చనవర్ తరువాత .. we can think of it. But we have laid down procedure here. Let the rule go on first.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు , ముఖ్యమంత్రిగారూ, ఈ పాపం ఎవరిది ? అన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమస్థానాల నుండి లేచి నిలబడ్డారు )

మిస్టర్ ఛైర్మన్ ః నేను చెబుతున్నాను కదా ? నాగేశ్వర రావుగారూ, మీరే ఈ ఛైర్‌లో కూర్చుని చెప్పారు .

శ్రీ పి . నాగేశ్వర రావు ః సార్ మా ఆవేదన మేమైనా చెప్పాలి, మీరైనా చెప్పాలి .

మిస్టర్ ఛైర్మన్ ః చెప్పారు కదా .

శ్రీ పి . నాగేశ్వర రావు ః చెప్పలేదు సార్, ఓబుళాపురం ల్యాండ్ రిలేటెడ్ మ్యాటర్స్ వున్నాయి .

మిస్టర్ ఛైర్మన్ ః నేను ఇస్తాను . But not now, only after Question Hour.

శ్రీ దాడి వీరభద్ర రావు ః ఏ రకంగా వచ్చిందో తమకు ఎక్స్‌ప్లెయిన్ చేస్తాము .

డా . కె . నాగేశ్వర్ ః ఓబుళాపురం మైన్స్ పైన వారికి ఆందోళన ఉంది . వారు చెబుతున్నారు . అధికారపార్టీ చెబుతున్నది . ఈ సభ నడవడానికి, దయచేసి అఖిలపక్షాన్ని పంపడానికి ..............

శ్రీ పి . నాగేశ్వర రావు ః రెండు నిముషాలు ఇవ్వండి .

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర రావుగారూ, వన్ మినిట్.. మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర రావుగారూ, వన్ మినిట్ ... Mr. Nageswar, you are going too long. Do not throw your ideas here.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః సార్, ఏ ఇష్యూ మీదనైనా కూడా ప్రభుత్వం చర్చిండానికి డిబేట్‌లో పార్టిసిపేట్ చేయడానికి, ఉన్న వాస్తవాలు సభ్యుల దృష్టికి తేవడానికి రడీగా వున్నాము . ఏ ప్రొసీజర్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వమంటారు ? క్వశ్చనవర్ తరువాత, మధ్యాహ్నమా, రేపా ఏ విధంగా డిస్కస్ చేసినా ఏమీ దాచిపెట్టాల్సిన అవసరం లేదు . తమరి అనుమతితో లేవనెత్తితే మీరు ఆదేశించిన విధంగా చర్చించడానికి సిద్ధంగా వున్నాము . నా రిక్వెస్ట్ ఏమిటంటే, దయచేసి క్వశ్చనవర్ కానివ్వండి . 10 ప్రశ్నలు ముఖ్యమైనవి ఉన్నాయి . అవి ఐపోయిన తరువాత మీరు ఏ విధంగా నిర్ణయించితే, ప్రభుత్వం స్పదించడానికి సిద్ధంగా ఉంది .

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్ర రావుగారూ, మీ క్వశ్చన్స్ చాలా ముఖ్యమైనవి ఉన్నాయి . మీరు ఇచ్చినవే ఉన్నాయి .

శ్రీ దాడి వీరభద్ర రావు ః మేము సమాధానం చెప్పక్కరలేదా ?

ఉ.10-10

MR.CHAIRMAN: Government will to give a statement on this.

SRI PUVVADA NAGESWARA RAO : Sir, for us Question Hour is important. Let the statement be given after that.

(Interruptions continued)

MR.CHAIRMAN: Please resume your seats. If you are unable to do that, I was compelled to adjourn the House.

SRI D VEERABHADRA RAO : Sir, why can not you take our advises ?

(At this juncture, Members from Treasury Benches also stood on their legs and started pleading with the Chair to continue the Question Hour)

MR.CHAIRMAN : If this is the case, it is difficult for any body to conduct the House. Please hear me first. The Government is prepared to make a statement at any time, after Question Hour. Then proceed with the Question Hour and there is no reason why, you are stalling it. If you will not resume your seats, I am forced to adjourn the House.

(Interruptions continued)

I am not yielding. I am very clear on my stand. After Question Hour, you will get the statement. Government is prepared to answer. What more do you want?

SRI N RAGHUVEERA REDDY : Sir, it had already been 20 minutes are over we are still unable to start the Question Hour.

(Repeated Interruptions)

MR.CHAIRMAN: Now, the House is adjourned for ten minutes.

**( The House then adjourned at 10-18 AM )**

( శాసన పరిషత్ తిరిగి విరామం అనంతరం ఉ.10.37 ని.లకు ప్రారంభమయినది)

( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మరొక్కసారి ఆలోచన చేసి చర్చించడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మేము ఆల్ పార్టీ డెలిగేషన్‌ని కోరుతున్నాము. అంతకన్నా ఏమీ లేదు.

MR.CHAIRMAN: Let the Question Hour go. Do not force the House to take an unpleasant decision. The House is with you for a discussion on every question and every motion. As far as possible, please follow the book and conventions. Now, I do not want to precipitate the matter because this is an Upper House. You please understand.

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. ఆల్‌పార్టీ డెలిగేషన్ యాక్సెప్ట్ చేస్తే చర్చ అవసరం లేదు. దానికి మేము అంగీకరిస్తాము.

MR.CHAIRMAN: Government says that they would make a Statement.

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనమనండి. దగ్గర ఉండి తీసుకువెళ్లమనండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డి: ఇది సున్నితమైన అంశం. పెద్దల సభ. ప్రత్యేకమైన సభా గౌరవాన్ని కాపాడవలసిన అవసరం ఉంది. అది అందరి సభ్యుల మీదా ఉంది. తమరు క్వశ్చన్ అవర్ అయిన తరువాత మంత్రిగారితో స్టేట్‌మెంట్ ఇప్పించిన తరువాత ఏమయినా సందేహాలుంటే క్లారిఫికేషన్ అడిగి నివృత్తి చేసుకోవలసిన అవసరం ఉంది. క్వశ్చన్ అవర్ రద్దు అయితే ఎలా? ఎంతో సమాచారం రావాలనే ఉద్దేశ్యంతో ప్రశ్నలు అడుగుతూ ఉంటే సమాచారం రావడం లేదు. క్వశ్చన్ అవర్ రద్దయిపోతోంది. దయచేసి మంత్రిగారి స్టేట్‌మెంట్ అయిన తరువాత టేకప్ చేస్తే బాగుంటుంది.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

MR.CHAIRMAN: I gave first preference to your party, Mr.Dadi Veerabhadra Rao. You are not going to say a different thing. Is it not? Let me hear Sri Puvvada Nageswara Rao, a Senior Member.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఎవరికి ఏ విషయం మీద ఎంత అవగాహన ఉన్నా ప్రొసీజర్ ప్రకారంగా కావాలి. I appeal to the main Opposition Party 'ఓబులాపురం' అంశం మీద ప్రభుత్వం కమిట్ అయితే క్వశ్చన్ అవర్ కంటిన్యూ అవ్వడానికి మాకు అభ్యంతరం లేదు.

MR.CHAIRMAN: Do you want to say a different thing? I think you agree with the House. I will certainly ask the Government to give a Statement as soon as the Question Hour is over.

శ్రీ కె. దిలీప్ కుమార్ః అలా అయితే ఓ.కె. క్వశ్చన్ అవర్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇప్పించండి.
ఉ.10.40

శ్రీ బొత్స సత్యనారాయణ :- అధ్యక్షా, వారు తమ హక్కులకు భంగం కలిగిందని అంటున్నారు. నేను ఆ విషయంలోకి పోను. కానీ, చట్టాన్ని గౌరవించే విషయం గురించి కూడా ఆలోచించాలి. చట్టాలను మనం తయారు చేశాము. చట్ట ప్రకారంగా వారికి లీజుకి ఇచ్చినప్పుడు, వారి అనుమతి లేకుండా, మేము చూసి వస్తామని వెళ్లి ..... మా మంత్రి గారు ఇప్పుడే ఏమి చెప్పారంటే, ప్రశ్నోత్తరాల సమయం అయిన తరువాత, శాసనసభలో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, మీ అనుమతి పొందిన ఇక్కడకు వచ్చి చెపుతామని చెప్పారు. శాసనసభలో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, ఇక్కడ స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు. శాసనసభలో ఇదే అంశమ్మై చర్చ జరిగింది. అక్కడ సమాధానం చెప్పడం జరుగుతుంది. మీరు అనుమతించిన పిమ్మట ఇక్కడ సమాధానం చెప్పడం జరుగుతుంది.

(అంతరాయం)

MR.CHAIRMAN : We will proceed with the question hour.

శ్రీ దాడి వీరభద్రరావు :-అధ్యక్షా, అన్ని పార్టీల సభ్యులని తీసుకు వెళ్లండి. ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- రేపు ఎవరైనా వచ్చి, ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్‌లోకి మమ్మల్ని అందర్ని తీసుకువెళ్లమని అడిగినప్పడు, మరొకయాన వచ్చి హెరిటేజ్‌ఫూడ్స్‌కి వెళదాము తీసుకువెళ్లండంటే తీసుకువెళతామా. అసలు వారిని ఎవరు వెళ్లమన్నారు. ప్రైవేటు ప్రాపర్టీలోకి అనుమతి లేకుండా ఎవర్నిబడితే వార్ని తీసుకువెళతామా.

శ్రీ దాడి వీరభద్రరావు :-అధ్యక్షా, ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్‌లోకి రావాల్సిందిగా మంత్రిగాన్ని, వారిని ఆహ్వానిస్తున్నాను.

శ్రీ కె. దిలీప్‌కుమార్ :- అధ్యక్షా, క్వశ్చన్ అవర్ తరువాత ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఉంటుందని మీరు సూచన చేశారు. ఇది పెద్దల సభ. ప్రొవొకేషన్స్ వద్దు. ప్రభుత్వం క్వశ్చన్ అవర్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఇస్తాను అంది. తరువాత అందరికి మాట్లాడే అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :-క్వశ్చన్ అవర్ అయిన తరువాత స్టేట్‌మెంట్ ఉంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావు గారు , దీలీప్‌కుమార్ గారు, మోహన్‌రెడ్డి గారు సూచనలు చేశారు. దయచేసి ముందు క్వశ్చన్ అవర్ కానీయండి. మీరు ఎప్పుడు అనుమతిస్తే అప్పుడు దానిపైన స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

MR.CHAIRMAN: Let us proceed with the question hour.

శ్రీ దాడి వీరభద్రరావు :- మంత్రి గార్కి ప్రిపరేషన్ అక్కర లేదు. మాట్లడమనండి.

(అంతరాయం)

MR.CHAIRMAN: You have to see the opinion and viewpoint of others also. I have heard others also. Now, I think you have to adjust to the opinion of others and accommodate others also. Now, if you insist , I have to tell the Government to take a decision. I have to name the persons. I am sorry. I have to name the persons who are not cooperating.

శ్రీ దాడి వీరభద్రరావు :-ప్రభుత్వం తనంతట తానే ముందుకు వచ్చి చెప్పాలి. ఇంత డిస్‌ప్యూట్ వచ్చినప్పుడు, రాష్ట్రం అంతా అల్లరిగా ఉన్నప్పుడు, వారు ఓపెన్‌గా వచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చే బాగుండేది. ఇక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య కాదు. సభ్యులకు సంబంధించిన సమస్య. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రకటన చేస్తే బాగుంటుంది.

MR.CHAIRMAN : Now Q.No.69.

( ప్రజాస్వామ్య విలువలను కాపాడండి. సభ్యుల హక్కులను కాపాడండి. సభా గౌరవాన్ని కాపాడండి అంటు తెలుగు దేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

(అంతరాయం)

MR.CHAIRMAN : Please resume your seats. Masqati, you are a senior Member. Please resume your seat.

(At that stage, Members belonging to TDP rushed to the podium)

(అంతరాయం)

Now I request the Minister to move the Motion.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ఇది చాలా బాధాకరమైన విషయం. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పిన దరిమల సభను ఈ విధంగా స్తంభింపజేయడం బాధాకరం. ఇప్పటికే 50 ని.ల సమయం వృథా అయింది. మీ అనుమతితో తప్పని సరి పరిస్థితుల్లో రిజొల్యూషన్ మూవ్ చేస్తున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

I beg to move:

"That under sub-rule (1) of Rule 308 of Ad hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for the question hour today."

1. Sri Chigurupati Vara Prasad
2. Sri Chennadi Sudhakar Rao
3. Sri Dadi Veerabhadra Rao
4. Sri Ibrahim Bin Abdullah Masquati
5. Sri Mallula Lakshmi Narayana
6. Sri Sidda Raghava Rao
7. Sri P.Yadagiri
8. Sri B. Raghavendra Reddy
9. Sri Revanth Reddy

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That under sub-rule (1) of Rule 308 of Ad hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for the question hour today."

1. Sri Chigurupati Vara Prasad
2. Sri Chennadi Sudhakar Rao
3. Sri Dadi Veerabhadra Rao
4. Sri Ibrahim Bin Abdullah Masquati
5. Sri Mallula Lakshmi Narayana
6. Sri Sidda Raghava Rao
7. Sri P.Yadagiri
8. Sri B. Raghavendra Reddy
9. Sri Revanth Reddy
10. Smt. Masala Padmaja

(PAUSE)

The Motion was carried and the Members named were suspended from the service of the House for the question hour of the day.

( ప్రజాస్వామ్య విలువలను కాపాడండి. సభ్యుల హక్కులను కాపాడండి. సభా గౌరవాన్ని కాపాడండి అంటు తెలుగు దేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు.)

శ్రీ రేవంత్‌రెడ్డి :- మసాల పద్మజ గారు హౌజ్‌లో లేరు. మీరు హౌజ్‌లో లేని సభ్యులను కూడా సస్పెండ్ చేస్తారా.

MR.CHAIRMAN: Suspended Members are requested to leave the House. Kindly leave the House.

ఉ.10.50

Those who are here only. No, not Padmaja. Do not confuse yourselves. Please leave the House.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP AT THE PODIUM CONTINUED)

Devender Reddy is not in the list of suspension. Smt. Padmaja is not in the list of suspension. Do not confuse yourselves. Smt.Padmaja is not here. Those who have interrupted the proceedings and got suspended may kindly leave.

(FURTHER INTERRUPTIONS)

Marshals may take the charge.

(At that stage, Marshals entered into the House. Without any resistance, the Members on their own left the House raising slogans.)

Now, we will take up questions.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పంచాయితీ ఎన్నికలలో కార్పోరేషను ఉద్యోగులు పోటీ చేయుట

ప్రశ్న నెం . 31 (69)

శ్రీ బుదాటి రాధాకృష్ణయ్య – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలింజేస్తారాః

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన వర్కర్లను సర్వీసు నుండి తొలగించిన విషయం వాస్తవమేనా;

ఆ) స్థానిక సంస్థనల ఎన్నికల సమయంలో కార్పొరేషన్ ఉద్యోగులు ఎన్నికలలో పోటీచేయవచ్చునని ఎన్నికల సంఘం నుండి ఆదేశాలు వున్నాయనే విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించక పోవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు గల కారణాలు ఏమిటి?

**రవాణ శాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) అవునండీ, 31 మంది ఉద్యోగలు పోటీచేశారు. ఇందులో 4గురు ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ ఉద్యోగుల (ప్రవర్తన) నిబంధనావళి ప్రకారం తొలగించడం లేదా డిస్‌మిస్‌చేయడం జరిగింది. రాజీనామాలను సమర్పించకుండా ఇటీవల ఎంపిటిసి/జడ్‌పిటిసి/జిపి ఎన్నికలలో పోటీచేసినట్టి 27 మంది ఇతర ఉద్యోగులకు సంబంధించి, సంబంధిత యూనిట్ అధికారులు అమలులోగల నిబంధనల ప్రకారం వారిపై క్రమశిక్షణా చర్య తీసుకొనే అంశం పెండింగులొ వుంది.

ఆ) అవునండీ, ఎపిఎస్‌జఆర్‌టిసి, సింగరేణి కాలరీలకు చెందిన ఉద్యోగులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీచేయవచ్చుననే అంశం వార్తా పత్రికల మధ్యమాలలో నివేదించడం జరిగింది. ఇది ఎపిఎస్‌ఆర్‌టిసి నిబంధనావళికి విరుద్ధంగా వున్నందున, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగారిని సంప్రదించగా, 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం నిబంధనల క్రింద ప్రభుత్వరంగ సంస్థల ''వర్క్మెన్'' పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలలో పోటీచేయడానికి అనర్హులు కారని తెలియపర్చారు. వారు పోటీ చేసినట్లయితే, అమలులోగల నిబంధనల క్రింద అవసరమయిన క్రమశిక్షణా చర్య తీసుకొనే అంశం ఆయా కార్పొరేషన్‌కు సంబంధించినదని తెలియపర్చారు.

ఇ) ఎన్నికల సంఘం వివరణ ప్రకారం మాత్రమే, కార్పొరేషన్ నిబంధనల క్రింద, తమ రాజీనామాలను సమర్పించకుండా ఎన్నికలలో పోటీచేసిన ఉద్యోగులపై అవసరమైన క్రమశిక్షాణా చర్యను ప్రారంభించడమయింది.

శ్రీ బుదాటి రాధకృష్ణయ్య:- అధ్యక్షా, ఆర్‌టిసిలో దాదాపు లక్షా 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అతి పెద్ద పబ్లిక్‌రంగ సంస్థ. అతి పెద్ద పబ్లిక్ సంస్థలో అనునిత్యం ఆర్థిక నష్టాలు వస్తున్నాయి. ఆర్‌టిసిని కాపాడాలని అనునిత్యం ప్రజల దగ్గర నుంచి, సంఘాల నుంచి ప్రజాప్రతినిధుల నుంచి అందరి దగ్గర నుంచి ఎన్నోసార్లు రిక్వెస్టు వచ్చిన మీదట వాలంటరిగా ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి నాయకత్వం ఏర్పడిన తరువాత ఈ ఆర్‌టిసిని కాపాడుతామని అన్నారు. దాదాపు అప్పటికే 200 కోట్ల రూపాయలు ఇవ్వడమే కాకుండా తదపరి 500 కోట్ల రూపాయలు వరకు ఆర్‌టిసికి ఇచ్చారు. డా. రాజశేఖరరెడ్డిగారు, మంత్రివర్గం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉన్నట్లయితే ఈరోజు ఆర్‌టిసి ఏ పరిస్థితిలో ఉండేది కనీసం కార్మికుల పరిస్థితులు ఎలాగు ఉండేవో భగవంతునికే తెలియాలి. ఆర్‌టిసి అడ్మినిస్ట్రేషన్‌లో కార్యక్రమాల్లో ఇంకా కొంత పారదర్శకత రావాలి. మార్పులు రావాలి . కార్మికుల గౌరవం పెరిగి ప్రతి కార్మికుడు ఆర్‌టిసి నాది, నా సొంతం నేను కష్టపడి పని చేయాలి. కష్టపడి అయినా ఆర్‌టిసికి లాభాలు తేవాలనే అభిప్రాయం కల్గినటువంటి విధంగా డెటుడే యాక్టివిటిస్ నడవాలి. ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికలు పొలిటికల్ ఎన్నికలు కాదని ప్రభుత్వం డిక్లేర్ చేసింది. ఎంపిటిసి, జిల్లాపరిషత్తు, శాసన సభ ఎన్నికలు పొలిటికల్. ఆర్‌టిసి కాని, సింగ్‌రేణి కార్మికులు కంటెస్టు చేయడానికి అభ్యంతరం లేదని క్లియర్‌గాచెప్పింది. ఎన్నికల కమీషన్

రూల్సును సూపర్‌సీడ్ చేస్తున్నది ఆర్‌టిసి రూల్సు. ఆర్‌టిసిలో దాదాపు 31 మంది ఎన్నికలో కంటెస్టు చేసారని 4గురును మాత్రమే తొలగించారని మంత్రిగారు చెప్పారు. ఈ రోజు ఎక్కడ ఉన్నాము 31 మంది ఎన్నికల్లో పోటిచేస్తే 4గురు మాత్రమే దొరికారా? ఇది పక్షపాతమైన వైఖరి, కేవలం ఐఎన్‌టిసిలో చేరిన వాళ్లనే మాత్రమే తొలగించారు. ఇతర సంఘాల యూనియన్ నాయకుల ఒత్తిడి వాళ్లు ముఖ్యంగా కుమ్మక్కై దొంగ సర్టిఫికెట్సు తీసుకొస్తే యాక్సెప్టు చేస్తూ ఓల్డు డేటుతో మెడికల్ సర్టిఫికెటు సబ్‌మిట్ చేస్తే కంటిన్యూచేస్తున్నారు. ఇది వాస్తవం కాదా? పంచాయితీ ఎన్నికల్లో పోటిచేసిన విషయం ఎన్నిల రికార్డ్సులో వుంటుంది. వరంగల్ డిపోలో ఆనంద్, మల్లయ్యలు పోటీ చేశారు, ఆనంద్ డ్యూటీ చేస్తున్నారు, మల్లయ్య ఇంటికి వెళ్లిపోయారు. ముఖ్యమంత్రిగారి దగ్గర మొర పెట్టుకుంటే దీనిని ఎగ్జామిన్ చేయమని ఆర్‌టిసి రాయడం జరిగింది. మంత్రిగారు దగ్గర మొర పెట్టుకున్నారు. షెడ్యూలుఎ కాస్టు కాండిడేట్, ఎన్నికల కమీషన్‌చెప్పింది. నామినేషన్ వేశారు. డి.ఎం .వేరే నాయకుల ప్రోద్బల్మంతో ఆనందన్ రెగ్యులర్ చేశారు. మల్లయ్యను ఇంటికి పంపారు ఆయన కాగితాలు పట్టుకొని భార్య పిల్లలతో వీదిలో తిరుగుతున్నాడు.

ఉ.11.00

కాబట్టి దయచేసి ఎస్సీకి చెందిన మల్లయ్యకు న్యాయం చేస్తారా లేదా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు : ఇది నేచరల్ జస్టిస్‌కు సంబంధించినది. ఫండమెంటల్ రైట్స్ కూడా ఇన్‌వాల్వ్ అయ్యాయి. ఎలక్షన్ కమీషన్ రూల్స్ కింద బాగానే చేశారు. కాని Public Sector workers they are working for Road Transport Corporation, Singareni Colories or for any other Corporation, గతంలో కంటెస్టు చేస్తూ ఉండేవారు. వారి గవర్నమెంట్‌లో చేశారు. అంతకు ముందు ఉన్న గవర్నమెంట్ ఉన్నప్పుడు చేశారు. మధ్యలో కొంత ఇబ్బంది వస్తే, దాన్ని కూడా సాల్వ్ చేశారు. రీఇన్‌స్టేట్ చేశారు నాకు తెలిసినంత వరకు. కాబట్టి, ఒక ఫండమెంటల్ రైట్ మీద అందులో ఒక కార్మికుడు పోటీ చేయడానికి వీల్లేదు. ఒకవేళ గెలిస్తే రాజీనామా చేయమని అడగటంలో తప్పు లేదు. ఎందుకంటే ఈ పని, ఆ పని చేయడం కష్టం. We have certain rules. డెమక్రాటిక్ వే లో ఎవరయితే నల్గురు పోటీ చేశారో, వారిని పెట్టుకోండి. అంతగా అయితే వారి నుండి ఏదైనా వ్రాయించుకోవలసి వస్తే, వ్రాయించుకోండి. కార్మికులు పోటీ చేయడానికి or any other institution or simply because they are the workers, అందుకని ఇది నేచరల్ జస్టిస్‌కు వ్యతిరేకంగా ఉంది, ఫండమెంటల్ రైట్స్‌కు వ్యతిరేకంగా ఉంది. దయచేసి మంత్రిగారు దీని పరిశీలన చేసి న్యాయం చేస్తే బాగుంటుంది. ఎందుకంటే గత పదిహేనేళ్ల చరిత్రలో అటు ఇటు చూశాం, చాలా మార్పులు చేసుకున్నాము. దీన్ని కూడా మార్చి, కార్మికులకు అనుకూలంగా ఉండేటట్లు నిబంధన ఉంటే బాగుంటుందని వారికి మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. కన్సిడర్ చేస్తారా లేదా?

డా.కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఇప్పుడే నాగేశ్వరరావుగారు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన తర్వాత రాజీనామా అడగవచ్చు అని. కాని వాస్తవానికి కోల్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉంది. పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయి ప్రభుత్వ ఎంప్లాయి కాదని, అదే విధంగా శత్రుచర్ల విజయరామరాజు కేసులో ఐటిడిఏ ఉద్యోగి పోటీ చేయవచ్చునని న్యాయ స్థానం తీర్పు ఉంది. అలాగే, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కేసులో యూనివర్సిటీ ఎంప్లాయి చేయవచ్చునని కలకత్తాకు చెందిన కేసులో కూడా కోర్టు తీర్పు ఉంది. నేను కూడా ఉస్మానియా యూనివర్సిటీలో ఇప్పటికీ ఉద్యోగినే. ప్రొఫెసరుని. లీవ్ తీసుకుని నేను పోటీ చేసి గెలిచాను. నా టెన్యూర్

మొత్తం పీరియడ్ నేను లీవ్‌లో ఉంటాను. తర్వాత నేను జాయిన్ కావచ్చు. ఆఫీస్ ఆఫ్ ది ప్రాఫిట్ కింద నా నామినేషన్ టైమ్‌లో కూడా అబ్జెక్షన్ వస్తే, రిటర్నింగ్ ఆఫీసర్ ఎలక్షన్ కమీషన్ యొక్క లీగల్ అడ్వయిజర్‌ను సంప్రదించి నా వాదన కరక్టు అని అంగీకరించారు. ఈ విధంగా కోర్టు తీర్పులున్నాయి. కాబట్టి పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులు, విశ్వవిద్యాలయాల ఉద్యోగులు ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. ఇంతకు ముందు గౌ.సభ్యులు రాధాకృష్ణయ్యగారు చెప్పారు ఇవి రాజకీయ ఎన్నికలు కావని. రాజకీయ ఎన్నికల్లో కూడా పోటీ చేయవచ్చు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉంది. ఇలా ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆపితే ఇక భారత ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో అనేక మంది నిపుణులు పోటీ చేయకుండా ఉండిపోతారు. అందువల్ల నేను ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌కు సంబంధించి వందల పేజీల కోర్టుల తీర్పులు ఉన్నాయి. కాబట్టి వాటిని పరిశీలించి ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయం ప్రతిపత్తి గల్గిన యూనివర్సిటీలు, ఇతర ప్రభుత్వేతర సంస్థలకు క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి అన్ని ఎన్నికల్లో పోటీ చేసే అర్హత, కోర్టు తీర్పులకు అనుగుణంగా, కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌కు సంబంధించి సుప్రీంకోర్టు ఏమి చెప్పిందంటే we have to differentiate between the Government and the Government authority అందువల్ల గవర్నమెంట్ అపాయింట్ చేసిన అథారిటీస్‌కు కూడా హక్కు ఉంది. కాబట్టి దాన్ని మరొకసారి పరిశీలన చేసి తగు ఇన్‌స్ట్రక్షన్స్ అందరికి ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా లేదా?

శ్రీ జి. వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, వరంగల్‌లో ఆర్టీసి కండక్టరు రవీంద్ర అనే అతను సర్పంచ్‌గా పోటీ చేసి ఎలక్టు అయిన తరవాత, అతనికి సంస్థ నుండి రావలసిన బెనిఫిట్స్ రాకుండా ఆపేశారు. కాబట్టి అతనికి రావలసిన బెనిఫిట్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. కమలాకర్‌రావు : రోడ్ ట్రాన్స్‌పోర్టు అథారిటీలో పనిచేస్తున్న అతను రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేసి, ఓడిపోయిన తరువాత మళ్లీ తన రాజీనామాను ఉపసంహరించుకోవడానికి గవర్నమెంట్‌కు విజ్ఞప్తి చేశాడని, గవర్నమెంట్ కన్సిడర్ చేస్తోందని వార్త దినపత్రికలో వచ్చింది. అందులో నిజం ఉందా? గవర్నమెంట్ కన్సిడర్ చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : రాధాకృష్ణయ్య మాట్లాడుతూ, ఎలక్షన్ కమీషన్ చాలా క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన తరువాత కూడా కార్పొరేషన్ యాక్షన్ తీసుకుందని చెప్పారు. సింగరేణి కాలరీస్, ఆర్టీస్ ఎంప్లాయిస్ వీరందరు కూడా ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని పత్రికల్లో వచ్చిన దాని మీద, ఆర్టీసి అధికారులు ఎలక్షన్ కమీషన్‌కు 29-6-2006వ తేదీన లేఖ రాశారు. దానికి ఎలక్షన్ కమీషన్ రిప్లయ్ ఇస్తూ పంచాయితీరాజ్ వంటి స్థానిక సంస్థల్లో పోటీ చేయవచ్చును. If they desire to contest the elections, it is for the Corporation to take necessary disciplinary action under the regulations of the Corporation for violations thereof. కాని ఆర్టీసి యొక్క రెగ్యులేషన్స్ ప్రకారం ఏ ఎంప్లాయి కూడా ఎలక్షన్లో ఏ పార్టీకి అయినా క్యాన్వాస్ చేయడం కాని, పోటీ చేయడానికి కాని వీల్లేదు. ఆర్టీసీ యొక్క రెగ్యులేషన్స్ they are addressed by the Government. దాని ప్రకారం కంటెస్టు చేయకూడదని అన్ని డిపో మేనేజర్లకు, అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. దాని మేరకు నల్గురి మీద యాక్షన్ తీసుకున్నప్పటికీ, పరిగి రామిరెడ్డి అనే మాజీ మంత్రిగారు ప్రభుత్వానికి ఒక రిప్రజెంటేషన్ చేస్తూ, ఎలక్షన్ కమీషన్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నప్పటికీ, కార్పొరేషన్ చర్య తీసుకుంటున్నదని, కాబట్టి దాన్ని మీరు పరిశీలించాలని, ఇది అన్యాయమని రిప్రజెంటే చేస్తే, కార్పొరేషన్‌ను రిపోర్టు అడిగాము. కార్పొరేషన్ రిపోర్టు ఇచ్చింది. కంటెస్టు

చేయవచ్చునని ఎలక్షన్ కమీషన్ రిపోర్టు ఇచ్చినప్పటికీ కూడా ఆర్టీస్ రెగ్యులేషన్స్ ప్రకారం కంటెస్టు చేయడనికి వీల్లేదు, ఆ క్లారిఫికేషనే ఆర్టీసి, ఎలక్షన్ కమీషన్‌కు ఇచ్చిందని, కాబట్టి దాని ప్రకారం మేము చర్యలు తీసుకున్నామని చెప్పడం జరిగింది. దాన్ని మేము లీగల్ ఒపీనియన్ కొరకు పంపించడం జరిగింది. ఈ లోపు ఆర్టీసీలో రికగనైజ్డ్ యూనియన్ అయిన నేషనల్ మజ్దూర్ యూనియన్ కూడా మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి వాళ్ల మీద ఫర్దర్‌గా గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చే వరకు చర్య తీసుకోవద్దని మేనేజ్‌మెంట్‌ను కోరడంతో ఫర్దర్ యాక్షన్ ఆపేయడం జరిగింది. రాధాకృష్ణయ్యగారు మాట్లాడుతూ, వరంగల్‌లో ఆనంద్, మల్లయ్య అనే ఇద్దరూ పోటీ చేసినప్పటికీ, ఆనందను ఉద్యోగంలో కంటిన్యూ చేస్తూ, మల్లయ్యను తొలిగించారని ఆనంద్‌కు ఒక న్యాయం, మల్లయ్యకు ఒక న్యాయమా, మల్లయ్యను తీసేసి అన్యాయం చేశారని చెప్పారు. దాన్ని నేను ఎంక్వయిరీ చేయిస్తాను. అటువంటిది ఏదైనా జరిగితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము. నాగేశ్వర్‌రావుగారు చెప్పారు నేచరల్ జస్టిస్‌కు వ్యతిరేకమని. గతంలో కూడా మేము ఇట్లా చేశామని చెప్పారు. ఖచ్చితంగా ప్రభుత్వం పరిశీలించి, ఆలోచించి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. రామిరెడ్డి : ఆర్టీసికి సంబంధించే కాకుండా, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో పనిచేసే వాళ్లు కూడా ఎమ్ఎల్‌సీ ఎన్నికల్లో కూడా పోటీ చేయవచ్చునా అనే అంశం మీద చర్చ వచ్చినపుడు మొన్న జరిగిన ఎన్నికల్లో ఏయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న శ్యామ్‌సుందరరావు అనే వ్యక్తి మా నియోజకవర్గంలో రాజీనామ పెట్టకుండా పోటీ చేయడం జరిగింది. అతను ఓడిపోయిన తర్వాత కూడా ఇప్పటివరకు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. కాంప్రహెన్సివ్ రూల్స్ లేవు గవర్నమెంట్ దగ్గర. యాక్ట్ లేదు. కేవలం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ మాత్రమే ఉన్నాయి. కాబట్టి ఆర్టీసి కానివ్వండి, యూనివర్సిటీలు కానివ్వండి, ఏయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్ కానివ్వండి, జిల్లా పరిషత్తుల్లో కానివ్వండి -- ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనుసరించవలసిన విధానాల గురించి కొత్తగా ఏదైనా ఉత్తర్వులు ఇస్తారా? రెండవది, మీరు నామినేషన్ టైమ్‌లోనే ఈ రకంగా పర్మిషన్ తీసుకున్నారా లేదా అని స్క్రూటినీలో అబ్జెక్షన్ చెప్పకుండా, ఎలక్షన్ అంతా అయిన తర్వాత డిసిమిస్ చేయడం, సెస్పండ్ చేయడం సరికాదు. మీరు నామినేషన్ ప్రొసీజర్ కూడా మార్చుకుంటారా, లేదా?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : చాలా క్లియర్‌గా ఆర్టీసి ఎలక్షన్ కమీషన్‌కు వ్రాయడం జరిగింది. కార్పొరేషన్ రూల్స్ ప్రకారం ఉద్యోగస్తులు ఎవరూ కంటెస్టు చేయడానికి వీల్లేదు. కాబట్టి వీరి నామినేషన్స్ యాక్సెప్ట్ చేయవద్దని ఆర్టీసి, ఎలక్షన్ కమీషన్ సెక్రటరీకి లెటర్ వ్రాయడం జరిగింది.
ఉ.11.10

నేను చెప్పాను, 29-6-06న ఆర్టీసీ ఉత్తరం రాశారు. దానిలో క్లియర్‌గా రాశారు. ఆర్టీసీ రూల్సు, రెగ్యులేషన్సు ఏవైతే ఉన్నాయో వాటి ప్రకారం ఆర్టీసీ ఎంప్లాయీస్ ఎన్నికలలో పోటీ చేయకూడదు. మరి మీరు పత్రికలలో ఇచ్చింది చూశాము, అది కరెక్టా కాదా అని అడిగేరు. అది కరక్టే అని చెబుతూ, మీ రెగ్యులేషన్సు ప్రకారం చర్య తీసుకోవచ్చునని క్లియర్‌గా క్లారిఫై చేశారు. దాని ప్రకారమే చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. దాని ప్రకారం కొంతమంది డిపో మేనేజర్లు యాక్షను తీసుకున్నాక కొన్ని రిప్రజెంటేషన్సు వచ్చి, అవి రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వాటి మీద ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోలేదు. సభ్యుల కోరిక మీద కొంత ఆలోచన చేస్తాము.

MR. CHAIRMAN: I have allowed enough over this question. Don't you like to go to other questions?

శ్రీ బి. మోహన్‌రెడ్డి : ప్రభుత్వానికి ఒక విధానం ఉందా? ఎలక్షన్సులో ఉద్యోగులు కంటెస్టు చేయడానికి, విశ్వవిద్యాలయాలలో పని చేసేవారు లీవు పెట్టుకుని కంటెస్టు చేసి, టెర్మ్ అయిపోయాక మళ్లీ వెళ్లి ఉద్యోగాలు చేసుకోవచ్చును. అదే గవర్నమెంటులో వారికైతే టీచర్సు విషయంలో గ్రాంట్సు అన్నీ గవర్నమెంటు నుంచి పోతాయి. టీచర్లు మాత్రం రాజీనామా చేసి పోవాలి. అదే విధంగా ఆర్టీసీలో కూడా. అది కూడా కార్పొరేషనే. ఇతర కార్పొరేషన్సు కొన్నిటికి అవకాశం ఇస్తున్నారు. ఆర్టీసీలో ఇవ్వడం లేదు. మంత్రి గారు పోటీ చేయకూడదంటున్నారు. ఎయిడెడ్ టీచర్సుకు అప్పుడూ ఇప్పుడూ కూడా 100 శాతం జీతం ప్రభుత్వం చెల్లిస్తోంది. యూనివర్సిటీల్లో వారు రాజీనామా చేయకుండా పోటీ చేసి గెలిచిన తర్వాత టెర్మ్ పూర్తి చేసుకుని మళ్లీ డ్యూటీకి వస్తున్నారు. ప్రభుత్వంలో ఒక్కొక్క డిపార్టుమెంటుకు ఒక్కొక్క రూలు ఉండటం ఏమిటి? స్పష్టంగా ఒక విధానం అంటూ ప్రభుత్వానికి ఉందా లేదా?

శ్రీ బి. రాధాకృష్ణయ్య : మినిస్టరు గారు చెప్పినపుడు రిఫర్ చేసిన ఇద్దరూ వరంగల్ జిల్లా వారే. 31 మందిలో ఎం.బి. మల్లయ్య అనే వ్యక్తి 10 రోజుల ముందుగానే డి.ఎం. గారికి అర్జీ పెట్టుకున్నాడు, నేను కంటెస్టు చేస్తానని. ఎలక్షను నామినేషన్ లోపల ఆయన రిప్లయ్ ఇవ్వలేదు. ఎస్ అనలేదు, నో అనలేదు. ఎలక్షన్ కమిషన్ చెప్పింది, అందరూ కంటెస్టు చేస్తున్నారు, he is deemed to have been accepted. ఈయన కంటెస్టు చేశాడు. అటువంటివాళ్లను తీసివేశారు. అసలు ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పకుండా కంటెస్టు చేసి, ఎలక్షన్ల తర్వాత దొంగ మెడికల్ సర్టిఫికెట్సు పెట్టిన వాళ్లను కంటిన్యూ చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఏదో అందరి విషయంలో నిర్ణయం తీసుకున్నపుడు తీసుకుంటామంటున్నారు. ఎలా అధ్యక్షా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఒక డిపోలో అంటే, కనుక్కుంటాను అన్నాను నేను. 211 డిపోలున్నాయి రాష్ట్రంలో. ఈ 211 డిపోలలో కొంతమంది డిపో మేనేజర్సు ఫాస్టుగా యాక్షను ఇనిషియేట్ చేయడం వల్ల ఆ నలుగురి మీద యాక్షను తీసుకున్నాక రిప్రజెంటేషన్సు రావడం జరిగింది. ఒక జిల్లాలో డిఫరెంట్ డిపోస్ అన్నారు. డిఫరెంట్ డిపోస్ అంటే అది కరెక్టు కాదు. 211 డిపోలున్నాయి. అన్నిటికీ కామన్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. కొంతమంది డిఎంలు ఇమీడియెట్‌గా యాక్టు చేశారు. కొంతమంది యాక్టు చేసేలోపలే గవర్నమెంటు నుంచి ఇన్‌స్ట్రక్షన్సు వచ్చాయి. తర్వాత రిప్రజెంటేషన్సు వచ్చాయి, మీరు ఆపండి అని. తర్వాత ఆపడం జరిగింది. మీరు అడిగింది పరిశీలిస్తాను. మీరు అడిగేరు. మిగిలిన 27 మంది గురించి పరిశీలిస్తాను. తీసివేయకుండా ఉండటానికి. సభ ఉద్దేశ్యం మేరకు ఖచ్చితంగా పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

SRI KANDULA LAKSHMI DURGESH PRASAD: Mr. Chairman, Sir, you have been repeatedly calling me as Durga Prasad. My full name is Kandula Lakshmi Durgesh Prasad.

మిస్టర్ ఛైర్మన్ : ఒక్కొక్కసారి ఏమవుతుందంటే, when the Hon'ble Minister for Agriculture, Sri N. Raghuveera Reddy read out the names of the suspended Members, due to disturbances, I could not hear them properly. Therefore, if I know your full name, there will be no objection for me to call by your full name.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు బ్లాంకెట్ల సేకరణ

ప్రశ్న నెం.32(25)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, శ్రీ గిడుగు రుద్రరాజు – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థుల కోసం చాలా ఎక్కువ సంఖ్యలో దుప్పట్లు, బెడ్‌షీట్లు మున్నగునవి అవసరమున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే నేతకారులను ప్రోత్సహించడానికి వాటిని ఆప్కోనుండి సేకరించడానికి ఏవైనా ప్రతిపాదనలున్నాయా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. సుభాష్ చంద్రబోస్) :**

అ. అవునండీ. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థుల కోసం పిల్లలకు బ్లాంకెట్లు, దుప్పట్లు పెద్ద మొత్తంలో అవసరమే.

ఆ. అవునండీ. వాటిని ఆప్కో ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తున్నామని తమ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా సంతృప్తికరంగా ఉంది. అయితే, వచ్చిన ఇబ్బంది, కొన్ని సందర్భాలలో చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నారన్న విషయం. అది వాస్తవమే అయినప్పటికీ, అది తమిళనాడుకు చెందిన చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నారని ఒకటి రెండు సందర్భాలలో వినిపిస్తోంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక వ్యవసాయంతో బాటు చేనేత రంగానికి కూడా సముచిత ప్రాధాన్యం ఇచ్చిన విషయం మనకు తెలుసు. ఇంప్లిమెంటేషనుకు వచ్చేసరికి, అధికారంలో ఇలాంటి లోపాలు వస్తే సరిదిద్దాలని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : ఒక్కొక్క పిల్లవాడికి 2 సంవత్సరాలకు 2 దుప్పట్ల చొప్పున ఇస్తున్నారు. అవి 6 నెలలకు చినిగిపోతున్నాయి. కాబట్టి రెండు సంవత్సరాలు ఉండేటట్లు ఎలాంటి దుప్పటి తయారు చేయాలో అవి ఆప్కో వారికి చూపిస్తే వారు అలాంటి దుప్పట్లు ఇస్తారా లేదా? ఆ ఆలోచన చేస్తారా?

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వచ్చేక ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్సులో గృహావసరాలకు వినియోగించే వస్తువుల క్వాలిటీని ఇంప్రూవ్ చేసిన మాట వాస్తవం. అయితే గత సంవత్సరం సుమారు 120 హాస్టల్సు వరకూ ఇవ్వడం జరిగింది. ఇపుడు 200

పైగా హాస్టల్సుకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దానికి హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే హాస్టల్సులో ఇచ్చే స్కాలర్‌షిప్పులు ఎంత సత్వరంగా ప్రభుత్వం ఇవ్వగలుగుతోంది? ప్రతి విద్యార్థికి ఇస్తున్న స్కాలర్‌షిప్పులు మొత్తం ఎంత అని మినిస్టరు గారిని అడుగుతున్నాను. అదే విధంగా చాలా సంక్షేమ హాస్టల్సుకి మంచి నీటి వసతి సౌకర్యం చాలా కష్టంగా ఉంది. ప్రభుత్వం దీనికి సంబంధించి హాస్టల్సులో, నాకున్న సమాచారం ప్రకారం, రాష్ట్రంలో 25 వేల పైచిలుకు ఉన్నాయి. వీటన్నిటికీ కన్‌సాలిడేటెడ్ వాటర్ స్కీం ఇంప్లిమెంట్ చేస్తారా? చేస్తే దాని వివరాలు చెప్పాలి. అదే విధంగా, ఎస్‌సి సంక్షేమ హాస్టల్సులో ఉన్న పరిస్థితులలో వాళ్ల లిట్రసీ రేటు ఎంత ఉంది?

శ్రీ డి. రాజేశ్వర రావు : అధ్యక్షా, కొంచెం డీవియేషను. సోదరుడు రుద్రరాజు గారు చెప్పినట్లు హాస్టల్సులో మంచినీటి కొరత ఉంది. శుభ్రమైన వాటర్ ఇవ్వడం లేదు.

ఉ . 11 . 20

కొన్ని సంవత్సరాల క్రితం కట్టిన బిల్డింగులలో వాటర్ లీకేజ్ ఉంది . అక్కడ పిల్లలు చదువుకోడానికి చాలా ఇబ్బందిగా ఉంది . బాత్‌రూములు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి . వీటిని ఇంప్రూవ్‌చేసే కార్యక్రమం ఉందా అని అడుగుతున్నాను .

శ్రీ పి . సుబ్బారెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారికి మీద్వారా తెలియజేస్తున్నాను . గత రెండుమూడు రోజుల క్రిందట ఒక విషయం ప్రస్తావించారు . ఏ ప్రశ్న వేశారో దానికి సంబంధించిన అనుబంధ ప్రశ్నలు ఉండాలి, మిగతావి అవసరం లేదని అన్నారు . రామయ్యగారు వేసింది అనుబంధ ప్రశ్న . చాలా ప్రశ్నలు గౌరవసభ్యులు వేస్తున్నారు . అలాంటి ప్రశ్నలు వేయవచ్చా అని మిమ్ములను అడుగుతున్నాను .

శ్రీ కె . దిలీప్ కుమార్ ః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . ముఖ్యమంత్రిగారు మహబూబ్ నగర్ జిల్లాలోని కోసిగి మండలానికి రెండు మూడు నెలల క్రిందట వచ్చారు . అప్పుడు ప్రతి విద్యార్థికి నాలుగు జతల బట్టలు ఇస్తామని చెప్పారు . స్నానపుగదులు, మరుగుదొడ్లు కూడా ప్రతి పదిమంది విద్యార్థులకు ఒకటి కట్టిస్తామని చెప్పారు . హాస్టల్స్‌లో ఇపుడు చాలామంది విద్యార్థులు చేరుతున్నారు . పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 15 వేల మరుగుదొడ్లు నిర్మాణానికి స్కీం తయారుచేశారు . వాటిని ఎవరు ఎగ్జిక్యూట్ చేయాలనేది కన్‌ఫ్యూజన్‌గా ఉంది . అవి గ్రౌండ్ కాలేదు . ఇది వాస్తవమేనా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ కె ఎస్ లక్ష్మణ రావు ః అధ్యక్షా, ఒక విషయం మంత్రిగారికి తమరిద్వారా మనవిచేస్తున్నాను . నెల రోజుల క్రిందట వారు గుంటూరు జిల్లా వచ్చారు . అక్కడి ప్రధానసమస్య సాంఘిక సంక్షేమ హాస్టల్స్ చాలా దారుణంగా ఉన్నాయి . రెంటచింతల లోని గరల్స్ హాస్టల్‌కు కాంపోండ్ వాల్ లేదు . వాచ్‌మ్యాన్ లేడు . గుంటూరు టౌన్లో 3 హాస్టల్స్ ఉన్నాయి . అక్కడా ఇదే పరిస్థితి ఉంది, అమ్మాయిల హాస్టల్ చాలా అధ్వాన్నంగా ఉందని మీదృష్టికి తెస్తున్నాను .

శ్రీ వి . సుబ్రహ్మణ్యంః అధ్యక్షా, దుప్పట్లు, రెండుజతల బట్టలు పిల్లలకు ఇస్తున్నారు . అవి చాలా నాసిరకంగా ఉన్నాయి . ఆ రెండుజతలు ఏ మూలకు చాలవు . చాలా ఇబ్బంది పడి వాటినే మాటిమాటికి వేసుకుని తీవ్రమైన గజ్జివ్యాధి బారిన పడుతున్న విషయం నేను చిత్తూరు జిల్లాలో

చూడడం జరిగింది. ఈ సంవత్సరం చిత్తూరు జిల్లాలో హాస్టల్స్‌లో చేరిన విద్యార్థుల సంఖ్య కూడా మూడువేలు తగ్గింది. మూడువేల సీట్లు మిగిలిపోయాయి. దానికి కారణం అలాంటి అనారోగ్య పరిస్థితి. వారి ఆరోగ్యానికి సంబంధించి పిహెచ్‌సిలలో ప్రతినెల చూడాల్సిన డాక్టర్లు లేకపోవడం, మండలస్థాయిలో ఎంఆర్‌వో ఆధ్వర్యంలోని కమిటీ దాదాపు ఫంక్షన్ కాకపోవడం, ఇది కాక హాస్టల్స్‌ను మెర్జ్ చేయడం ప్రారంభించారు. మెర్జ్ చేయడంవలన దూరం పోవడంతో సీట్ల సంఖ్య తగ్గడం, పిల్లల సంఖ్య తగ్గడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రతి హాస్టల్‌కు ముగ్గురు విద్యా వాలంటరీర్లను అదనంగా ఏర్పాటుచేసి విద్యార్థుల అవసరాలు తీర్చడానికి పూనుకుంటామని చెబుతున్నారు. మంచి ప్రతిపాదనే కానీ ఈ ప్రతిపాదన ఇంతవరకు అమలుకాలేదు. మంత్రిగారు దయచేసి దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ వై. శివ రామిరెడ్డి: హాస్టల్ నిర్మాణానికి డబ్బు శాంక్షన్ అయినప్పటికీ ఖర్చు చేయడానికి అవకాశం లేని పరిస్థితి కొన్నిచోట్ల ఉంది. ఉదాహరణకు మా ఉవరకొండ ఏరియాలో హాస్టల్ నిర్మాణానికి ఒక కోటి రూపాయలపైన శాంక్షన్ కాబడి సంవత్సరం గడుస్తున్నా భూమి ఇచ్చేందుకు డోనర్స్ ముందుకు రాని పరిస్థితి ఉంది. దానికి ల్యాండ్ పర్చేజ్ చేయడానికి అవకాశం ఉందా ? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి మజ్జి శారద: అధ్యక్షా, హాస్టల్స్‌లో విద్యార్థులకు రెండు జతల బట్టలు ఇస్తున్నారు. అవి క్వాలిటీ బాగుండడం లేదు. క్వాలిటీ పెంచి రెండుజతలు కాకుండా నాలుగుజతలు సంవత్సరానికి ఇచ్చే యోచన ప్రభుత్వం వద్ద ఏమన్నా ఉంది ? లేకపోతే నా అభ్యర్థనను కన్సిడర్‌చేసి పెంచితే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

ఉ.11.30

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: ఆప్కో నుండి దుప్పట్లు కొనుగోలు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. నేను అడిగేది ఏమిటంటే వసతి గృహం ప్రారంభించిన రోజే వాటిని ఇస్తారా ? ఇస్తే ఒక్కొక్క దుప్పటిధర ఎంత ? క్వాలిటీ ఎంత ? మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. రాధాకృష్ణయ్య: ఆఫీసర్స్ వారి ఇష్టం వచ్చినట్లు సెలక్ట్ చేస్తున్నారు. వాటి మెయిన్‌టెనెన్స్, క్వాలిటీ వంటి విషయాలు చూడడానికి హాకర్స్‌తో మాట్లాడడానికి ఒక ఎడ్వయిజరీ కమిటీని వేస్తే బాగుంటుంది.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్: ఛైర్మన్ సర్, ఈ సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు సంబంధించిన దుప్పట్లు ఆప్కో నుండి కొనుగోలు చేస్తున్నాము. తమిళనాడు నుండి దిగుమతి చేసుకునే పరిస్థితి లేదు. మేము ఇండెంట్ పెట్టిన తరువాత సకాలంలో ఆప్కోవారు సరఫరా చేస్తారు. సభ్యులు ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నారని ఆవేదన చెందడం సత్యదూరం. అదివారు గ్రహించాలని కోరుతున్నాను. మరుగుదొడ్ల నిర్మాణం ఎవరు చేస్తున్నారు అని అడిగారు. ఎస్ ఇ, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ వారు మరుగుదొడ్ల నిర్మాణం చేస్తున్నారని తమదృష్టికి తెస్తున్నాను. అన్ని హాస్టల్స్‌లో మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం రెనోవేషన్‌కు కూడా రు. 4. 5 కోట్లు

శాంక్షన్ చేశాము , పూర్తి సంతృప్తికరంగా చేస్తున్నామని చెప్పడంలేదు . అది చేయడానికి మరిన్ని నిధులు కావాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది . వారు కూడా అంగీకరించారు. ఆ ఫైల్ సర్క్యులేషన్‌లో ఉంది . త్వరలో ఈ రాష్ట్రంలో వున్న వసతిగృహాలకు రెనోవేషన్ చేయాలని ఉంది . ఆ కార్యక్రమం చేపట్టబోతున్న విషయం తమరిదృష్టికి తెస్తున్నాను . గౌరవసభ్యులు రెండుజతల బట్టలు సరిపోవడంలేదనే ప్రశ్న లేవనెత్తారు . ఈ సంవత్సరం నుండి నాలుగు జతల బట్టలు ఇవ్వాలని ఆదేశాలు ముఖ్యమంత్రిగారు ఇచ్చారు . నాలుగుజతల బట్టలు ఆప్కో నుండి కొనుగోలు చేస్తున్నారు . దానికి జిల్లా స్థాయిలో పర్చేజింగ్ కమిటీ ఉంది. దానికి జాయింట్ కలక్టరు ఛైర్మన్‌గా , పూర్తి నాణ్యతను పరిశీలించిన మీదట సరఫరా చేయడం జరుగుతుంది . పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌గురించి కూడా గౌరవసభ్యులు అడిగారు . 2006-07 లో 4,21,107 మందికి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇచ్చాము . 5,56,000 మందికి స్కాలర్‌షిప్స్ ఈ సంవత్సరం ఇవ్వాలని అనుకుంటున్నాము . దీనికి ఒక్కొక్కరికీ రు . 340 చొప్పున జరుగుతుంది . అలాగే డిగ్రీ చదువుకునే వారికి రు . 250లు నెలకు ఇవ్వడం జరుగుతుందనే విషయం గౌరవసభ్యులకు తెలియజేస్తూ, హాస్టల్స్ నిర్వహణలో ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నాము . నేను బలహీన వర్గాలకు చెందినవాడిని . హాస్టల్స్ విషయంలో ఏ మాత్రం విస్మరించకుండా న్యూట్రిషన్ ఇవ్వడంలో ఇది కూడా చాలామంది గౌరవసభ్యులు అడుగుతున్నారు . విద్యా వాలంటీర్స్ అపాయింట్ చేయాలని నిన్ననే స్పెషల్ చీఫ్ సెక్రటరీ , ఎస్ఎస్ఏ , చీఫ్ సెక్రటరీతో మాట్లాడి వసతిగృహాలను స్పెషల్ స్కూల్స్‌గా ట్రీట్‌చేస్తూ విద్యా వాలంటీర్స్‌ను ఇవ్వాలని కోరడం, దానికి వారు అంగీకరించడం జరిగింది . త్వరలోనే అన్ని వసతిగృహాలలో విద్యా వాలంటీర్స్‌ను అపాయింట్ చేయడం జరుగుతుంది . ఇంతకుపూర్వం హాస్టల్స్‌లో రిజల్ట్సు తక్కువ రావడానికి కారణం ఏమిటని అడిగితే పిల్లల సంఖ్య ఎక్కువగా ఉందని చెప్పేవారు . ఇప్పుడు హాస్టల్స్‌లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెరిగింది . కొన్ని హాస్టల్స్‌లోనయితే సెంట్ పర్సంట్ రిజల్ట్సు వచ్చిన పరిస్థితి ఉంది . రాష్ట్రంలో 75 .5 శాతం రిజల్ట్సు సాధించారు . ఇంకా పురోగతి సాధిస్తారని భావించడంలో ఎటువంటి అనుమానం లేదు . దయచేసి గౌరవసభ్యులు ఈ విషయంలో ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు . ఈ సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది . దయచేసి ఆహార సరఫరా, విద్యార్థుల మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి కొంతవరకు మీ ఆవేదన అర్థం చేసుకున్నాను . మెయిన్‌టెనెన్స్ పూర్తిగా అన్ని వసతులతో, హంగులతో కలుగజేస్తామని గౌరవసభ్యులకు తమరిద్వారా తెలియజేస్తున్నాను . దుప్పట్లు, పుస్తకాలు అన్నీ ఇవ్వడం జరుగుతుంది .

MR.CHAIRMAN: Question No. 33 will be taken-up later along with Question No. 32.

## రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రశ్న నెం.34(50)

సర్వశ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, పువ్వాడ నాగేశ్వర రావు, జల్లి విల్సన్ – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రవేశపెట్టిన సఫర్ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తున్న విషయం కూడా వాస్తవమేనా , అయితే ఆ వివరాలేమిటి ?

ఇ. రోడ్డు ప్రమాదాలకు కారణాలను గుర్తించడానికి సహాయపడుతున్న శాఖల వివరాలేమిటి ?

**రవాణా శాఖమంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ. అవునండీ

ఆ. అవునండీ

ఇ. రవాణా, పోలీసు, వైద్య, ఆరోగ్య, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాలు, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలు సహాయపడుతున్నాయి .

శ్రీ కె . లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం లో మొటది ప్రశ్నకు అవునండీ అని వచ్చింది . అదేవిధంగా రెండు మూడు ప్రశ్నలకు అవుననే సమాధానం వచ్చింది . కొంతవరకు ఇది కాంట్రడిక్టరీ అనిపిస్తుంది . మనకు స్టాటిస్టిక్స్ తీసుకుంటే సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో 38 వేల రోడ్ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయనే సమాచారం ఉంది . అదేవిధంగా యావరేజ్‌గా చూస్తే రోజుకు 105 యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి . ఇప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 50 లక్షల వాహనాలు ఉన్నట్లుగా అంచనా . యాక్సిడెంట్స్ పెరుగుతున్నాయి అనుకుంటే, ప్రతిష్టాత్మకమైన సఫర్ కార్యక్రమం ద్వారా పెరుగుతున్న ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉంది . తగ్గాల్సిన అవసరం ఉంది . మూడవ ప్రశ్నలో పెరుగుతున్నాయి, అని సత్ఫలితాలు ఇస్తున్నాయి అనే సమాధానం ఒకదానికి మరొకటి కాంట్రడిక్టరీగా ఉంది . దీనికి మరింత పదును పెట్టేదానికి ఏదన్నా కార్యక్రమం ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ డి . రాం రెడ్డి : రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని మంత్రిగారు ఒప్పుకున్నందుకు సంతోషం . స్పీడ్ బ్రేకర్స్ దగ్గర పెద్ద రోడ్లు, చిన్న రోడ్ల దగ్గర కూడా రంగులు వేసి కనిపించేవిధంగా ఉంచడంతో పాటు రాత్రిపూట కూడా కనిపించే పద్ధతిలో గ్లాస్ ఫిటింగ్ చేసే పద్ధతి లేకపోవడం వలన రాత్రిపూట స్పీడ్ బ్రేకర్స్ దగ్గర ప్రమాదం జరుగుతున్నది . దీనిని మంత్రిగారు గుర్తించారా ? డ్రైవర్లకు గుర్తింపు కార్డు ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ పి . నాగేశ్వర రావు : అధ్యక్షా, మంచి మంచి రోడ్లు వస్తున్నాయి . కొత్త కొత్త వెరైటీ కార్లు ఇండియాకు వస్తున్నాయి . రోడ్ యాక్సిడెంట్స్ కూడా బాగా జరుగుతున్నాయి . ఈ రోడ్ల మీద ప్రయాణం చేస్తున్నపుడు ఏదో చోట యాక్సిడెంట్స్ చూస్తూనే ఉన్నాము . అదృష్టవశాత్తు మనలాంటి వారు ఇందులో ఇన్‌వాల్వ్ కాలేదు . రోడ్ వైడెనింగ్ చేసేప్పుడు చంద్రబాబు నాయుడిగారి టైంలో గానీ మీరు వచ్చిన తరువాత గానీ రోడ్ వైడెనింగ్ చేసేప్పుడు డివైడర్స్ పెట్టారు . ఆ డివైడర్స్ దగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన డేంజర్ సిగ్నల్స్ పెట్టకపోవడం వలన సరైన లైటింగ్‌తో పర్మినెంట్ సిగ్నల్స్ పెట్టకపోవడం వలన రోడ్ వైడెనింగ్ జరిగిన తరువాత కొన్ని వేల యాక్సిడెంట్స్ జరిగినట్లుగా అభియోగం ఉంది . అక్కడ లారీలు, కార్లు డివైడర్స్ మీదకు ఎక్కుతున్నాయి .

Hundreds of people are dying for the last three years. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పాటు, ఇండియాలో సూట్ కాని విధానం పెట్టడం, తలకాయ లాంటిది బయట పెట్టడం వలన లారీ కానీ, ఆర్‌టిసి, వోల్వో బస్సు కానీ కొట్టేస్తున్న పరిస్థితి ఎన్‌హెచ్ 5 లో చూశాను . తగిన జాగ్రత్తలు డివైడర్స్ వద్ద తీసుకోకపోవడం వలన ఇలాంటి యాక్సిడెంట్స్ జరుగుతున్న మాట వాస్తవమా కాదా ? రోడ్ డివైడర్స్ వద్ద ఎన్ని యాక్సిడెంట్స్ జరిగాయి ? ఎంతమంది చనిపోయారు ? దయచేసి చెబుతారా ? లేకపోతే సమాచారం తెప్పించి చెప్పండి .

శ్రీ జి . వి . శేషు : అధ్యక్షా, విజయవాడ నుండి హైదరాబాద్ వచ్చే రోడ్ కొంతవరకు ఫోర్ వే చేయబడింది . మిగతా రోడ్‌కు కూడా ఫోర్ వే చేసే ఉద్దేశ్యం ఏమన్నా ఉందా ? ఉంటే త్వరగా చేయాలి ఎందుకంటే పెద్దలు నాగేశ్వర రావుగారు చెబుతూ, అదృష్టవశాత్తు మనకెవరికి యాక్సిడెంట్ కాలేదని చెప్పారు . నేను యాక్సిడెంట్‌కు గురయ్యాను . విషయం ఏమిటంటే మన రవాణా శాఖమంత్రిగారి కుమారుడి వివాహానికి వెళ్లి వస్తున్నపుడు చౌటుప్పల్ దగ్గరకు వచ్చేప్పటికి ఖచ్చితంగా యాక్సిడెంట్ జరిగింది . ఎదురుగా వచ్చే లారీ కొట్టేసినపుడు నేను, నా బిడ్డ, డ్రైవరు ముగ్గురం మరణించేవారం . ఈ సభలో ఉండేవాళ్లం కాము . ఆ రోడ్‌లో రావాలంటే భయం వేస్తుంది . దానిని ఎంత త్వరగా చేస్తే అంతమంది ప్రాణాలు కాపాడినవారవుతారని మనవిచేస్తున్నాను .

శ్రీ బి . మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాత్రిపూట డ్రైవర్స్ తాగి డ్రైవ్ చేయడం వలన ఎక్కువ యాక్సిడెంట్స్ కావడానికి అవకాశం ఉంది . డ్రైవర్స్ 100, 150 కిలోమీటర్లు డ్రైవ్ చేసిన తరువాత ప్రభుత్వం వారికి విశ్రాంతి కలిగించే విధంగా పడుకోడానికి, భోజనానికి ప్లానింగ్ చేస్తే కొంతవరకు ప్రమాదాలు నివారించవచ్చు . రెండవది కొత్త కొత్త కార్లు రావడం వలన మన అందరికీ డ్రైవింగ్ తెలుసు .. మనకే ఎంతో కొంత స్పీడ్ పోవాలనిపిస్తుంది . యాక్సిడెంట్స్ జరగడానికి అవకాశం ఉన్నచోట బోర్డులు పెడితే డ్రైవర్లు ఎలర్ట్‌గా ఉండడానికి అవకాశం ఉంటుంది . టర్నింగులు వచ్చేప్పుడు పాత బోర్డులు చాలావరకు పోయినాయి . కొత్తవి రాత్రిపూట కూడా కనిపించే విధంగా కలర్స్‌తో పెడితే డ్రైవర్స్ ఎలర్ట్‌గా ఉండడానికి అవకాశం ఉంది . తగు ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి తమరిద్వారా మంత్రిగారిని తగుచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ జి . శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా పట్టణాలలో చాలామంది స్కూలుకు వెళ్లే పిల్లలు ఆటోలలో పోతుంటారు . కార్లు ఉంటాయి . ఆ అవకాశం ఉంటుంది . కానీ గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదపిల్లలు స్కూల్స్‌నుండి వెళ్లేప్పుడు బస్సులు చాలా తక్కువగా ఉంటాయి . అందుకని రద్దీ ఎక్కువగా ఉంటుంది . అందువలన గ్రామీణ ప్రాంతాలలో సర్వీసుల ఆదాయం కొంత తక్కువగా ఉన్నా , ఈ బడిపిల్లలను తీసుకుని వచ్చే కార్యక్రమం ఏదైతే ఉందో బస్సుల సంఖ్య పెంచేవిధంగా మంత్రిగారు చర్యలు తీసుకుంటే అక్కడ కూడా చిన్న పిల్లలకు యాక్సిడెంట్లు జరిగే పరిస్థితి తప్పుతుందని తెలియజేస్తున్నాను .

శ్రీమతి సిహెచ్ గంగాభవానీ : అధ్యక్షా, ఇందాక శేషన్నయ్య చెప్పినట్లు కోదాడ దగ్గర చాలా సివియర్‌గా ఉంది . నాకు కూడా ఆర్‌టిసి బస్సు యాక్సిడెంట్ రెండు సంవత్సరాల క్రిందట కావడం

జరిగింది .   అలాంటి ఇబ్బంది ఉన్నచోట  పెద్ద పెద్ద యాక్సిడెంట్లు జరిగే ప్రాంతాలను ఐడెంటిఫై చేసి భవిష్యత్తులో అక్కడ అలాంటి యాక్సిడెంట్లు కాకుండా చర్య తీసుకుంటే బాగుంటుంది . రెండవది ఆర్‌టిసి బస్సు స్పీడు 60 కిలోమీటర్ల వేగంలో  లాక్ సిస్టం ఏమన్నా ఉందా ?  దానివలన కొంత ప్రయోజనం ఉంటుంది . డ్రైవర్లు మద్యపానం సేవించి  ఉంటే  టెస్ట్ చేసే సిస్టం ఉంది .  అది సక్రమంగా ఇంప్లిమెంట్ అవుతున్నదా ?  మద్యపానం సేవించకుండా ఉండేవిధంగా పదే పదే  టెస్ట్‌లు, స్పీడ్ లాకింగ్ విధానం  యాక్సిడెంట్స్ అయ్యే ప్రాంతాల మీద దృష్టిసారించడంతో పాటు దగ్గర స్టేషన్‌లో అత్యవసరం వైద్య సదుపాయం కూడా ఉంటే బాగుంటుంది .   కోదాడలో బస్ యాక్సిడెంట్ అయినపుడు రెండు బస్సులు   అతుకుకొని పోవడం జరిగింది .  కిటికీలో నుండి  దూకి అందరికీ తగువిధంగా సహాయం చేయగలిగాను .   కోదాడ దగ్గర దయచేసి చూడండి . నేను వెస్ట్ గోదావరి నుండి   బైరోడ్  కోదాడ మీదుగా  రావాలి . నేను బ్రతికి బట్టకట్టాలంటే ,  గౌరవసభ్యురాలిని . ఆడపిల్లను దయచేసి కొంచెం చూడండి .  పదే పదే వెస్ట్ గోదావరికి వెళ్లవలసి ఉంటుంది .
ఉ.11.40

శ్రీ ఆర్.సత్యనారాయణ :  అధ్యక్షా, 7వ నెంబరు, 9వ నెంబరు జాతీయ రహదారుల మీద, రాజీవ్ రహదారి మీదా నిత్యమూ ప్రమాదాలు జరుగుతున్నాయి.  ఈ రహదారులపై ప్రయాణం చేయాలంటే భయపడే పరిస్థితి వుంది. ఇవి మృత్యు రహదారులుగా మారిపోయాయి.  ఈ రోడ్లన్నీ రక్తసిక్తం అవుతున్నాయి. వి.ఐ.పి.లకు కూడా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి.  వేగంగా వచ్చే వాహనాలు ఢీకొని నుజ్జు నుజ్జవుతున్న పరిస్థితి వుంది.

ఇసుక లారీల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.  అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నందు వల్ల అధికారులు వాటిని అరికట్టడంలో విఫలం అవుతున్నందు వల్ల కూడా ఈ యాక్సిడెంట్లు పెరుగుతున్నాయి. వీటిని అన్నిటినీ దృష్టిలో వుంచుకుని రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రభుత్వం ఒక సమగ్రమైన విధానాన్ని ఏర్పాటు చేసి అమలు చేస్తుందా ?  చేస్తే అందుకు సంబంధించిన చర్యలు ఏమి తీసుకోబోతున్నారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.  ఈ 3 రహదారుల మీదా సగటున 500 మంది వరకూ ప్రాణాలు కోల్పోతున్నారని మనకు వున్న రికార్డులు చెబుతున్నాయి.  మరి మనుషుల విలువైన ప్రాణాలను కాపాడడానికి ప్రభుత్వం సరియైన చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: It seems that problems are common and general.  Everybody is raising the same problems.

جناب ایچ اے رحمان۔ چیرمین صاحب! National Highway No.7 پر اور دوسرے جتنے highways ہیں، بعض لاریاں ایسے main roads پر رکی ہوئی رہتی ہیں کہ لوگوں کو نظر نہیں آتیں۔ ان lorries کے نہ back lights ہیں اور نہ ہی danger lights۔ لوگ کھڑی ہوئی lorries کو جا کر ٹکر دے کے ختم ہو رہے ہیں۔ اس لئے ہمارے چیرمین صاحب سے request ہے کہ ambulance کا ہر highway پر بندوبست رہنا چاہئے۔ ساتھ ہی ساتھ اگر حکومت کو واقعی اتنی دلچسپی ہے تو helicopter کا بھی بندوبست کرنا چاہئے کہ خدا نخواستہ اگر کبھی اتنا بڑا accident ہو جائے تو زخمی شخص کو city کو لایا جا سکے۔ جب ترقی ہو رہی ہے تو ہمارے دیش میں پوری ترقی ہونی چاہئے۔ Thank you Sir.

శ్రీ వి.బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ మధ్య రోడ్డు యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్న సందర్భంలో వారికి సహాయపడడం కోసం హెల్ప్‌లైన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసారు, చాలా సంతోషం. కాని ఒక హెల్ప్‌లైన్ సిస్టమ్, యాక్సిడెంట్ అయిన సందర్భంలో ఏ హాస్పిటల్‌కు పోతే మంచిది అనే సలహాలు ఇచ్చేది వచ్చింది. ప్రత్యేకంగా కొన్ని కార్పొరేట్ వైద్య సంస్థలకు వీరు వెళ్లేటట్లుగా సలహాలు ఇవ్వడం అనేది జరుగుతోంది అనే మాట వాస్తవమేనా ? రోగులు రోడ్డు ప్రమాదాల వల్ల గాయపడి సతమతమవుతూ వుంటే, వారితో కొన్ని హాస్పిటల్స్ వ్యాపారం చేసుకునే విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం.

ఒక హెల్ప్‌లైన్ సిస్టమ్ అయితే దానికయ్యే ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వం భరిస్తున్నా కూడా ఎక్కడా ఆ పేరు లేకుండా, తన సొంత సంస్థ పేరుతో చలమణీ కావడం జరుగుతోంది. ఇది న్యాయమా అధ్యక్షా ? సమాధానం చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈవాళ భారత దేశం మొత్తమంతా ఆలోచించవలసిన విషయం రోడ్ యాక్సిడెంట్స్ గురించి. భారత దేశంలో హయ్యస్ట్ యాక్సిడెంట్స్ జరుగుతున్న మాట వాస్తవం. అందులో మన రాష్ట్రం కూడా ఏ మాత్రం తీసిపోలేదు. మనకున్న సమాచారం ప్రకారం, 2005 లో 37,289 యాక్సిడెంట్లు జరిగితే అందులో 10,168 మంది చనిపోవడం జరిగింది. 2006లో సుమారుగా 12,300 మంది దాకా చనిపోవడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో యాక్సిడెంటల్ డెత్స్ చాలా ఎక్కువ జరుగుతున్నాయి, దీని మీద ఇమ్మీడియట్‌గా అటెన్షన్ పెట్టాలనే ఉద్దేశ్యంతో 2005 అక్టోబరు 2వ తారీఖు నాడు ' సఫర్ ' (సేఫ్టీ ఆల్వేజ్ ఫర్ ఆల్ రోడ్స్ ) అనే కార్యక్రమం తీసుకున్నారు.

ఇందులో భాగంగానే ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్, రాష్ట్రంలో 4,00,034 మందికి అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ కాని, రిఫ్రెష్‌మెంట్ కార్యక్రమం కాని సెన్సిటైజ్ చేసే కార్యక్రమం కాని తీసుకోవడం జరిగింది. అట్లాగే 2,21,000 మంది కాలేజ్ స్టూడెంట్స్‌కు ట్రాఫిక్ రూల్స్, అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కాని, ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కాని తీసుకోవడం జరిగింది. అనేక రకాలైన కార్యక్రమాలు తీసుకోవడం వల్ల మనం గత సంవత్సరంలో భారతదేశంలో నాల్గవ స్థానంలో వున్నవారం ఈ సంవత్సరం ఐదవ స్థానానికి రావడం జరిగింది.

నేను ఒకటే చెబుతున్నాను, రోడ్ సేఫ్టీ మెజర్స్‌లో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకుంటున్న చర్యలను ఇంతకు ముందు ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఏ ప్రభుత్వమూ తీసుకోలేదని చెప్పగలను. ఇప్పుడు మన రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలు భారత దేశంలో ఏ రాష్ట్రమూ కూడా తీసుకోవడం లేదని కూడా చెప్పగలను. ఎందుకంటే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దీని మీద ఎక్కువ శ్రద్ధ చూపించి ఫ్రీక్వెంట్‌గా చీఫ్ సెక్రటరీ లెవెల్‌లోను, ఆయన లెవెల్‌లోనూ మీటింగ్స్ పెట్టి యాక్షన్ ప్లాన్ తయారుచేయడం జరిగింది.

మనకు జరుగుతున్న యాక్సిడెంట్స్‌లో 85 శాతం హ్యూమన్ ఎర్రర్స్ వల్ల జరుగుతున్నాయి. ఇందాక గౌరవ సభ్యులు చెప్పిన విధంగా రోడ్ ఇంజనీరింగ్ వల్ల కాని, రోడ్డు టెక్నికాలిటీస్ వల్ల కాని జరిగే ప్రమాదాలు కేవలం 15 శాతం మాత్రమే. మిగిలిన 85 శాతం హ్యూమన్ ఎర్రర్స్ వల్లనే జరుగుతున్నాయి. దానిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో డ్రంకెన్ డ్రైవింగ్ విషయంలో కూడా యాక్షన్ తీసుకోవడం జరిగింది. దానిని గుర్తించడానికి బ్రీత్ ఎనలైజర్స్‌ను 58 దాకా తీసుకున్నాము. ఇంకొక 600 దాకా ప్రొక్యూర్ చేస్తున్నాము. టెండర్లను పిలిచారు, తొందరలోనే వాటిని పోలీసు, ట్రాన్స్‌పోర్టు అధికారులకు ఇవ్వడం జరుగుతుంది.

అట్లాగే 5 ఇంట్రాసెప్టర్స్, 22 సర్వేలెన్స్ కెమెరాలు తీసుకోవడం జరిగింది. స్పీడ్ గవర్నర్లను జిల్లాలలోని స్కూల్ బస్సులకు, మాక్సీ క్యాబ్స్‌కు, టాక్సీలకు, ఇంట్రడ్యూస్ చేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ తయారు చేయడం జరిగింది. అన్ని వెహికిల్స్‌కూ వాటిని ఏర్పాటు చేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఈ మధ్యనే సదర్న్ ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగినపుడు కూడా అన్ని రాష్ట్రాల కాన్‌సెన్సస్‌తో స్పీడ్ గవర్నర్లను ఏర్పాటు చేయాలని అనుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో పెడితే కొంత మంది హై కోర్టుకు వెళ్లడం జరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చే వారు కూడా వున్నారు కాబట్టి అన్ని రాష్ట్రాలలో వారి యొక్క కాన్‌సెన్సస్ తీసుకుని స్పీడ్ గవర్నర్లను ఏర్పాటు చేయాలని అనుకున్నాము.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఫాటల్ యాక్సిడెంట్స్ విషయంలో డ్రైవింగ్ లైసెన్స్‌లను సస్పెండ్ చేయడం కాని, క్యాన్సిల్ చేయడం కాని, వంటి చర్యలను తీసుకోవడం జరిగింది. అట్లాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేస్తే, కాగ్నిజబుల్ అఫెన్స్ క్రింద తీసుకోవాలని కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే నిర్ణయించి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అట్లాగే స్టేట్ లెవెల్ రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌ను స్ట్రెంగ్దెన్ చేయడం కోసం, దానికి కావలసిన స్టాఫ్‌ను ఇవ్వడం జరిగింది. దాని యొక్క ఎఫెక్టివ్ ఫంక్షనింగ్ కోసం రోడ్ సేఫ్టీ స్టడీ చేయడం కోసం ' నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ ' వారికి అప్పచెప్పడం జరిగింది. వారు స్టడీ చేసి, రిపోర్టు ఇచ్చిన తరువాత దాని ప్రకారం యాక్షన్‌ను తీసుకుంటాము.

రోడ్ సేఫ్టీ సెల్ అనేదానిని కమీషనర్ ఆఫీసులో క్రియేట్ చేసి డెప్యూటీ కమీషనర్ స్థాయిలో ఒక డి.టి.సి. ను ఇన్‌ఛార్జ్‌గా పెట్టడం జరిగింది. ఎన్.హెచ్. 9లో యాక్సిడెంట్లు జరుగుతున్నాయని చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. డబుల్ లైన్ రోడ్ వుండడం వల్ల జరుగుతున్నాయి, 4 లైన్ రోడ్స్ కాకపోవడం వల్ల జరుగుతున్నాయని చెప్పారు. 4 లైన్ రోడ్ చేయడానికి టెండర్లు అయ్యాయి, తొందరలో పని మొదలు పెడతారు. ఎన్.హెచ్. 9 లో వున్న కలెక్టర్లతోనూ, ఎస్.పి.లతోనూ ఒక మీటింగ్ పెట్టడం జరిగింది. ఇప్పటికే యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఒకటి, అట్లాగే ట్రాఫిక్ జామ్స్ జరుగుతున్నాయని ఇంకొకటి, ఈ రెండు ఇష్యూస్ మీదా ఎన్.హెచ్. 9 మీద రెవ్యూ పెట్టడం జరిగింది.

ఉ.11.50

అది కూడా కాకుండా, ఈ సైడెనింగ్ విషయంలో ట్రాఫిక్ జామ్స్ అవుతున్నాయి. దానికి కావలసిన చర్యలు ఏమి చేయాలో చెబితే చేయడం జరుగుతుంది. ఎన్.హెచ్.9లో, హైదరాబాద్ నుండి విజయవాడ రోడ్ సైడ్ పోలీస్ట్ స్టేషన్‌కి క్రైన్స్ కావాలనీ, ఫోర్ వీలర్స్, సూమో, క్వాలీస్ కావాలనీ, మోటార్ సైకిల్స్ కావాలని అడగడం జరిగింది. అది ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నుండి ప్రొవైడ్ చేస్తామనీ, వారి రిక్వైర్‌మెంట్ మేరకు ఒప్పుకున్నాము. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నుండి యూజర్ ఛార్జెస్‌తో పే చేస్తున్నామని చెబుతున్నారు. ఎప్పుడూ లేని విధంగా, ట్రాన్స్‌పోర్ట్ యూజర్ ఛార్జెస్ నుండి 25 శాతం సంవత్సరానికి రు.10 కోట్లు ఖర్చు చేయడానికి ముఖ్యమంత్రిగారు అనుమతి ఇచ్చారు. ఏ విధంగా హెల్మెట్ తప్పనిసరి చేశామో, సెల్‌ఫోన్ విషయంలో, సీట్ బెల్ట్ విషయంలో ఈ రాష్ట్రం అనేక చర్యలు తీసుకుంటోంది. సేఫ్టీ మెషర్స్ తీసుకుంటున్నాము. దీనికిగాను ఖర్చుకు వెనకాడడం లేదు. మనిషి ప్రాణాలు విలువయినవి. దానిని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ మధ్యలో అంబులెన్స్‌కిగాను ఫోన్ నెం: 108 రాష్ట్రంలో ఎక్కడ నుండి ఫోన్ చేసినా, మినిమం 10 నిమిషాల్లో యాక్సిడెంట్ స్పాట్‌కి అంబులెన్స్‌తోసహా వచ్చి తీసుకువెళ్లడం జరుగుతోంది. పేషంట్‌ని ఆ ఆసుపత్రికి తీసుకువెళ్లినా, డాక్టర్ లీగల్ కాంప్లికేషన్స్ గురించి ప్రశ్నించకుండా, వెంటనే డాక్టర్ పేషంట్‌ని అటెండ్ కావాలని కూడా ఈ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. పేషంట్‌ని ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే ఇంతకుముందు భయపడేవారు. మనకెందుకని ఇదివరలో చావు బ్రతుకుల్లో పేషంట్ ఉన్నా కూడా వెళ్లే పరిస్థితి ఉండేది కాదు. ఆసుపత్రికి తీసుకువెళ్లినా, కేసు కాబట్టి, ఎఫ్.ఐ.ఆర్., మొదలైనవన్నీ ఉన్నాయనీ ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నా పట్టించుకునేవారు కాదు. కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌తో చర్చించి ఉత్తర్వు జారీ చేసింది. యాక్సిడెంట్‌అయి ఆసుపత్రికి తీసుకువెళ్లిన వారికి వెంటనే డాక్టర్ అటెండ్ కావాలని అన్నారు. ఉత్తర్వు ఇచ్చారు. పువ్వాడ నాగేశ్వరరావుగారు అడిగారు. సింగిల్ లైన్‌లో జరిగిన యాక్సిడెంట్స్ వల్ల 2,679 మంది, డబుల్ లైన్ యాక్సిడెంట్స్ వల్ల 2,840, త్రీ లైన్ యాక్సిడెంట్స్ వల్ల 174 మంది, ఫోర్‌లైన్ యాక్సిడెంట్స్ వల్ల 854 మంది చనిపోయారు. ఎక్కడయితే ఫోర్‌లైన్‌లో సెంటర్ డివైడర్ ఉందో అక్కడ తగ్గుతూ ఉంది. ఎక్కడయినా డివైడర్ ఉంటే, డివైడర్ తరువాత కటింగ్ వరకూ పోకుండా, చుట్టూ తిరిగి రావాలని అక్కడే టర్న్ అవుతున్నారు. అప్పుడు ఎదురునుండి వాహనాలు రావడం యాక్సిడెంట్స్ అవ్వడం జరుగుతోందన్నారు. డ్రైవర్ కాన్ఫిడెంట్‌గా వెళుతూ ఉంటారు. సడన్‌గా అపోజిట్ నుండి రావడంతో యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుతూ ఉన్నాయి. వాటిని తగ్గించే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎక్కడయితే డివైడర్స్ ఉన్నాయో, అక్కడ అపోజిట్‌గా వాహనాలు వస్తే, ఫైనింగ్ ఎక్కువ చేయాలని ఉద్దేశ్యంతో ఉన్నాము. గ్రామీణ ప్రాంతాలలో ఈనాడు, పదవ తరగతి, ఇంటర్మీడియట్ డ్రాపౌట్స్ వారందరూ ఆటోలు నడుపుతున్నారు. టౌన్స్ దగ్గర ఉండే చోట్ల ఆటోలను ఎక్కువగా నడుపుతున్నారు. పర్మిటెడ్ పాసెంజర్స్‌కన్నా ఎక్కువగా తీసుకువెళ్లడం, వాహనాల టాప్ మీద ఎక్కించుకుని తీసుకువెళ్లే పరిస్థితులు ఉన్నాయి.

MR. CHAIRMAN: Particularly school children are going by over-loaded vehicles.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సెవెన్ సీటర్‌కి సంబంధించి కూడా ఆలోచన చేస్తున్నాము. ఆ సమస్య లేకుండా ఉండడం కోసం మినీ బస్సులు ప్రొవైడ్ చేయడం కోసం 28వతేదీ ఆర్.టి.సితో రెవ్యూ సమావేశం పెట్టుకున్నాము. ప్రస్తుతం మినీ బస్సులు గ్రామాలలో ప్రొవైడ్ చేసే విషయం ఆలోచన చేస్తున్నాము. ఇందాక దాదాపుగా 50 లక్షల వాహనాలు ఉన్నాయని అన్నారు. 68 లక్షల వాహనాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఆటోలు, ట్యాక్సీలు,మ్యాక్సీ క్యాబ్స్‌లలో అనుమతిని మించి ప్యాసెంజర్స్ ఉంటున్నారు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్న స్టాఫ్ చాలా తక్కువగా ఉంది. ఎన్‌ఫోర్స్ చేయడానికి చాలా తక్కువగా ఉన్నారు. స్థానికంగా ఉన్న విజిబుల్

అఫెన్సెస్ మీద ట్రాన్స్‌పోర్ట్‌వారు ఎన్‌ఫోర్స్ చేయడానికిగాను స్థానికంగా ఉన్న సబ్ ఇన్స్‌పెక్టర్‌కి అధికారాలు ఇవ్వడం జరిగింది. ఆటోస్, జీప్స్, ఇసుక లారీలు మొదలైన వాహనాల్లో అనుమతికి మించి ప్రయాణిస్తే, ఇతర విషయాల్లోనూ కంట్రోల్ చేయడానికి మధ్యలోస్థానికంగా సబ్ ఇన్స్‌పెక్టర్‌కి అధికారాలు ఇవ్వడం జరిగింది. అనేక రకాల చర్యలు తీసుకుంటున్నాము. మనం తీసుకుంటున్న చర్యలకుగాను కంపారిజన్ స్టేట్‌మెంట్ తెప్పించాను. ఇతర రాష్ట్రాల్లో ఏమి చర్యలు తీసుకుంటున్నారో ఆ మొత్తం చదివితే సమయం వృధా అవుతుంది. కానీ మనం తీసుకుంటున్నన్ని చర్యలు భారతదేశంలో ఏ రాష్ట్రమూ తీసుకోవడం లేదు. దీని మీద ప్రభుత్వం చాలా కాన్ఫిడెంట్‌గా ఉందని సదరు విషయాన్ని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు రెండు నెలలకు ఒకసారి రెవ్యూ చేస్తున్నారు. ఈ మధ్యలో చీఫ్ శెక్రటరిగారి నేతృత్వంలో యాక్షన్ ప్లాన్ తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. అది వచ్చిన తరువాత దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Question No.35 (78) is postponed at the request of the Member. Question No.36 (12)stands in the names of suspended member and is not taken up. Q.Nos.37 (107) and 38 (129) are postponed at the request of the members. Q.Nos.39 (55) and 40 (112) stand in the name of suspended members and hence not taken up.

S.N.Q.No.40-B also stands in the name of suspended members and is not taken up.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం: 2 ఎ0 (40–ఎ).

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి, శ్రీ ఇఎస్. ఇంద్రసేనారెడ్డి – గౌ.న మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు కోసం రూ.1639 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్ర ప్రభుత్వ వాటా వివరాలేమిటి?

ఇ) మెట్రోరైలును ప్రారంభించడం కోసం గుర్తించిన మార్గం ఏమిటి?

ఈ ) సదరు ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభిస్తారు. ఎప్పటికి పూర్తి చేస్తారు?

**మున్సిపల్ శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండి

ఆ) ప్రాజెక్టు మొత్తం అంచనావ్యయం రూ.8,482 కోట్లు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటు రూ.1,638 కోట్లుకాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1,638 కోట్లను, రూ.180 కోట్ల ఈక్విటీలో 11 శాతాన్ని భరిస్తుంది. మిగతా రూ.5,206 కోట్ల వ్యయాన్ని భరించాల్సి ఉంటుంది.

ఇ) మెట్రో రైలు ప్రాజెక్టును మూడు మార్గాలలో అమలు పరచడమవుతుంది. అవేవంటే, మియాపూర్ – పంజాగుట్ట – ఎం.జె. మార్కెటు – చైతన్యపురి – ఎల్.బి.నగర్ (29.87 కి.మీ, 27 స్టేషన్లు )

జూబిలీ బస్‌స్టేషను – సికిందరాబాదు రైల్వే స్టేషను – సుల్తాన్‌బజారు – ఫలక్‌నుమా (14.78 కిలోమీటర్లు, 20 స్టేషన్లు ) ఉస్మానియా విశ్వవిద్యాలయం (హబ్సిగూడ) – తార్నాక – బేగంపేట – యూసఫ్‌గూడ – శిల్పారామం (21.74 కిలోమీటర్లు, 20 స్టేషన్లు )

ఈ ) పిపిపి (పబ్లిక్ ప్రయివేట్ భాగస్వామ్యం) పద్ధతిలో బిఓటి (నిర్మించడం, నిర్వహించడం, బదలీ చేయడం) ప్రాతిపదికపై ఈ ప్రాజెక్టును అమలు చేయడమవుతున్నది. 2007, అక్టోబరు నాటికి బిఓటి డెవలపరును ఖరారు చేయడమవుతుందని ఆశించడమయింది. 2007వ సంవత్సరం ముగిసేనాటికి ప్రాజెక్టు పనిని ప్రారంభించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టును 4 సంవత్సరాలలో పూర్తి చేయాలని ఆశించడమయింది.

మ.12.00

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి :– అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో, ప్రైవేటు సంస్థ భాగస్వామ్యంతో ప్రభుత్వం నిర్మించబోయే మెట్రో రైల్ లైనని చెప్పారు. ప్రైవేటు కన్‌స్ట్రక్షన్ కంపెనీలను గుర్తించడంలో ఏ పద్ధతి అవలంభిస్తున్నారు. ఎక్స్‌పీరియన్స్ విషయంలో ఇంతకు ముందున్న వారిని సంప్రదిస్తారా? లేక కొత్త వారిని సంప్రదిస్తున్నారా? ఢిల్లీ మెట్రోరైలు నిర్మాణానికి బాధ్యులైన శ్రీధరన్ గారి అడ్వైజస్‌ని ఈ ప్రాజెక్టులో తీసుకొంటున్నారా.

శ్రీ కోనేరు రంగారావు :– అధ్యక్షా, ఇది ఎస్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ ఇ.సి.ఎల్., ఎస్.సి.ఎల్. కోల్‌కతా, సింగపూర్ ఎమ్.ఆర్.పి., సింగపూర్ ఎస్.టి.ఇ. మ్యాగ్న ఆర్‌మోర్ మలేషియా, సీమన్స్ జర్మనీ, ఎమిరేట్స్ ట్రేడ్ ఏజన్సీ, ఇ.టిఎ. దుబాయ్, నాగార్జునా కన్‌స్ట్రక్షన్స్, రిలయన్స్ ఎనర్జీ అనీల్ అంబానీ గ్రూప్, బంసార్డియా కెనడా, జి.వి.కె. గామండ్స్, ఆల్‌స్టమ్ స్టామ్, ఐ.డిఎఫ్.సి. నవభారత్ మోటీవ్, ఇటలీ, ఐ.టి.డి. థాయిలాండ్, ఐఎల్.ఎఫ్ఎస్, వీటి ద్వారా వీరిని షార్ట్ లిస్ట్‌గా అప్లై చేశారు. ఏడుగురు అప్లై చేస్తే, వీరిని షార్ట్ లిస్ట్‌గా నిర్ణయించడం జరిగింది. వీరు టెండర్స్ పెట్టిన తరువాత కొన్ని కండీషన్స్ ఉన్నాయి. ఆ కండీషన్స్‌ని ఎవరైతే నిర్వహించడానికి అంగీకరిస్తారో వారిలో ఒక్కరికి మాత్రమే ప్రైవేట్ అండ్ ప్రభుత్వ పార్ట్‌నర్ షిప్ తో నిర్ణయించి, ఈ ప్రాజెక్టుని పూర్తి చేయించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గ్లోబల్ టెండర్స్‌ని పిలిచాము. శ్రీధరన్ కన్‌స్ట్రక్షన్స్‌ని అప్పాయింట్ చేశాము. టెక్నికల్ ఫైనాన్షియల్ అర్హతలు ఉండాలి. వారికి ఇచ్చిన టెక్నికల్ అర్హతలు ఉండాలి. ఫైనాన్షియల్ అర్హతలు ఉండాలి. ప్రీవియస్‌గా మంచి ఎక్స్‌పీరియన్స్ ఉండాలి. ఇవన్నీ చూసిన తరువాతనే, ప్రెస్టేజీయస్ ప్రాజెక్టు కనుక, వారిచే నిర్ణయించడానికి అంగీకరించబడుతుందని గౌరవ సభ్యులను తెలియజేస్తున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి :– మంత్రిగారు చెప్పిన చాలా కంపెనీలకు రైల్వే కన్‌స్ట్రక్షన్‌లో అనుభవం లేదన్న విషయం మన అందరికి తెలిసిందే. వారు షార్ట్‌లిస్ట్‌లో రావడానికి ఏ కారణాలను ప్రభుత్వం పరిశీలించింది.

శ్రీ కోనేరు రంగారావు :– అధ్యక్షా, ఈ మెట్రో ట్రైన్ విషయంలో వీరికి ప్రీవియస్‌గా ఎక్స్‌పీరియెన్స్ లేకపోవచ్చు. కానీ అనేక రకాలైన ప్రాజెక్టుల విషయంలో ఎక్స్‌పీరియన్స్ ఉంది. అప్లై చేయమన్నాము. చేశారు. షార్ట్ లిస్ట్ చేశాము. ఈ ప్రాజెక్టుకి సంబంధించి చేయగల అర్హతలు ఉంటాయని అనుకొన్నాము. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటి ఉంది. ఆ కమిటి పిరిశీలించిన తరువాతనే వారికి ఇస్తాము. మేము చెప్పిన 5 కపెనీలకు ఇచ్చేది లేదు. ఐదుగురులో ఎవరికైతే ఎక్స్పీరియన్స్ ఉందో, ఎవరికైతే ఫైనాన్షియల్ పొజిషన్ ఉందో, ఎవరైతే , ఈ

ఇచ్చే ప్రెస్టేజియస్ ప్రాజెక్టుని సక్రమంగా నిర్వహించగల్గుతారో, వారికి మాత్రమే ఈ కాంట్రాక్ట్‌కి అర్హులుగా నిర్ణయించి, సెలక్ట్ చేయడం జరుగుతుంది. ప్రతి కంపెనీకి ఉన్న ఎక్స్‌పీరియన్స్‌ని మేము పరిశీలన చేస్తాము. మా ఎక్స్‌పర్ట్స్ కమిటి దానిని నిర్ణయం చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె.నాగేశ్వర్ :- అధ్యక్షా, ఇప్పటికే హైదరాబాద్ నగర జనాభా 60లక్షలకి పెరిగింది. వచ్చే పది సంవత్సరాల కాలంలో కోటి దాటబోతోందని అంటున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను ఏ ఏ ప్రాంతాల్లో ఏ ఏ రూట్స్‌లో పెరుగుతోందో చూడాలి. ట్రాఫిక్ రద్దీ ఎక్కడెక్కడ ఉందనే అధ్యయనం జరిగిందా. జరిగితే, ఆ అధ్యయన వివరాలు మాకు ఇవ్వాలని కోరుతున్నాను. దేనికి అనుగుణంగా, ఈ మెట్రో రైల్ పాయింట్లను నిర్ణయించారు. ఇప్పుడు ఒకవైపు ఫ్లై ఓవర్స్ కడుతున్నారు. రోడ్డు ట్రాన్స్‌పోర్టు, రైల్ ట్రాన్స్‌పోర్టు ఇలా అన్ని రకాల ట్రాన్స్‌పోర్టులను ఇంటిగ్రేట్ చేసినప్పుడు ఫలితాలు సక్రమంగా ఉంటాయి. 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్ స్ట్రాటజీ' ప్రభుత్వం దగ్గర ఉందా. మెట్రో మళ్లీ మళ్లీ కట్టరు. కనుక, భవిష్యత్తు 50, వంద సంవత్సరాల పర్‌స్పెక్టీవ్ ప్లానింగ్ మీకు ఉందా, ఉంటే ఆ వివరాలు చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, అధ్యయనం చేయడం జరిగింది. దాని ప్రకారంగానే రూట్స్ నిర్ణయించడం జరిగిందని తెలియజేస్తున్నాను. మహా నగరంలో ఎక్కువ రద్దీ ఉంది. కాబట్టే, అనేక అనర్ధాలు జరుగుతున్నాయి. వీటిని నివారించడానికే మెట్రో రైళ్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఈ మెట్రోరైలు మూడు మార్గాల్లో అమలు చేయడం జరుగుతోంది. మియాపూర్ నుండి ఎల్.బి.నగర్ వరకు వయా పంజాగుట్ట, ఎం.జె. మార్కెటు ద్వారా, అలాగే జూబిలీ బస్ స్టేషన్ నుండి ఫలక్‌నుమ వరకు వయా సికింద్రాబాద్ రైల్వే స్టేషను, సుల్తాన్‌బజారు ద్వారా, అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం (హబ్సీగుడా) నుండి శిల్పారామం వరకు వయా తార్నాక, బేగంపేట, యూసఫ్‌గుడా ద్వారా రైలు రూట్స్‌ని నిర్ణయించడం జరిగింది. ఈ రూట్స్‌లో దాదాపు 63 బస్ స్టేషన్స్ ఉంటాయి. ఇవి నిర్మాణం చేయడం వల్ల రద్దీ తగ్గడమే కాకుండా ప్రయాణీకులకు మూడు వంతుల కాలంలోనే వారు చేరాల్సిన గమ్యస్థాలకు చేరుతారు. పొల్యూషన్ కూడా నివారించబడుతుంది. ఇవన్నీ అధ్యయనం చేసి ఈ ప్రాజెక్టుని నిర్ణయించడం జరిగింది. ఈ ప్రాజక్టు చాలా ఉపయోగకరమైన ప్రాజెక్టు. ఈ మహానగరానికి చాలా ప్రిస్టేజీయస్ ప్రాజెక్టుఅని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. ఆమోస్ :-అధ్యక్షా, ఢిల్లీ మెట్రో రైల్ ఎక్స్‌పీరియన్స్‌ని దృష్టిలో పెట్టుకొని , ఆ రైల్వే సిస్టమ్ ప్రకారం దీంట్లో ఏ విధంగా అధ్యయనం చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌గా డిక్లేర్ చేసిన తరువాత, మంత్రి గారు రూట్స్ ఏవైతే చెప్పారో అవి వాటికి అనుగుణంగా లేవు.
మ.12.10

దీనిని ఏమైనా మార్చడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ఆలోచన ఉన్నదా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఢిల్లీలో ఉన్న మాదిరిగా ప్రారంబిస్తే రష్ తక్కువ కావడానికి అవకాశం వుంటుంది. మొత్తం లైన్ అయిన దాకా వెయిట్ చేస్తారా? పీస్ మీల్‌గా, పీస్‌మీల్‌గా తయారు చేసి స్టార్టు

చేస్తారా? ఢిల్లీలో అదే పద్ధతి కొనసాగుతుంది కాబట్టి ఎప్పటి నుంచి స్టార్టు అవుతుంది, దీని ఖర్చు వివరాలు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఢిల్లీని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కూడా మెట్రో ట్రైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం చేశాము. ఢిల్లీలో గవర్నమెంటు నిర్ణయం చేసింది, కాని నిర్మాణం చేశారు. మనం మాత్రం ప్రయివేటు పబ్లిక్ పార్టనర్‌షిప్‌లో దీనిని నిర్మాణం చేయాలని నిర్ణయించాము. దాని ప్రకారంగా ఇవి అన్ని జరుగుతున్నాయి. అమోస్‌గారు రూట్ ఏమైనా మార్చే ఆలోచన ఉన్నదా అనేది ప్రస్తుతం ఇంతటితో కాదు 3 రూట్లలో మేము నిర్మాణం చేస్తాము. ఇంకా అవసరం అయితే దీని ఫలితాలు చూసి ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరాలు లేవు అనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. మీకు చెప్పాను మొత్తం ఖర్చు 8482 కోట్ల రూపాయలు అవుతుంది. దానిలో కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వంకాని మొత్తం 40 శాతం వుంటుంది. 1683 కోట్లు సెంట్రల్ గవర్నమెంటు, 1638 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా పబ్లిక్ పార్టనర్‌షిప్ దాని మీద బేస్ చేసుకొని మనం నిర్మాణం చేస్తున్నాము. కనుక మనకు ఈక్విటీ షేర్ క్రింద దానిలో ఉండడానికి మనం 180 కోట్ల రూపాయలు ప్రభుత్వం భరించవలసి వుంటుంది . దీని మొత్తం 8482 కోట్ల రూపాయలతోఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## ప్రకటన

## ఓబుళాపురం ఇనుప ఖనిజ గనుల ప్రాంతంలో ఎం.ఎల్.సి.ల అరెస్టు మరియు విడుదల

MR.CHAIRMAN: I am to announce to the House that Sri B.Narayana Rao, Sri N.China Rajappa, Sri Y.V.B.Rajendra Prasad and Smt.Masala Padmaja, M.L.Cs. along with others were arrested at 4.30 p.m. in Cr.No.34/7 under Section 143, 188, 447, 186, 506 of I.P.C. read with Section 149 of IPC of D.Hyrehal Police Station, while violating prohibitory orders under Section 144 of Cr.P.C., at Obulapuram iron mine area. Later they were released at 5.30 p.m. on the same day.

Now the House is adjourned for ten minutes for Tea.

(The House adjourned at 12.15 p.m. for Tea)

(టీ విరామనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12గం.35 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు)

శ్రీ డి. వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ అనుమతితో ఒక్క నిమిషం. అసెంబ్లీలో ఓబుళాపురం అంశానికి సంబంధించి చర్చ జరుగుతోంది. సంబంధిత మంత్రిగారు అక్కడ రిప్లయ్ ఇస్తున్నారు. నా రిక్వెస్టు ఏమిటంటే, అక్కడ రిప్లయ్ అయిన మరుక్షణమే వారిని ఇక్కడకు తీసుకుని వస్తాము. అంతవరకు మిగిలిన బిజినెస్ కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. తప్పని సరిస్థితుల్లో దీన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN : Then we will take Call Attention.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : తప్పించుకోవాలనే ఉద్దేశ్యం లేదు. అక్కడ ఆ సభలో మంత్రిగారు రిప్లయ్ ఇస్తున్నారు కాబట్టి నేను రిక్వెస్టు చేయడం తప్ప చేయగల్గింది ఏమీ లేదు. అక్కడ అయిన తర్వాత, అధ్యక్షుల వారి దృష్టికి తీసుకుని వస్తాను. మంత్రిగారిని ఇక్కడకు తీసుకుని వస్తాము. ఇక్కడ స్టేట్‌మెంట్, రిప్లయ్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి. యాదగిరి : అఖిలపక్షం కమిటీ పంపించామన్నాము. అదీ లేదు. స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అది కూడా ఇవ్వడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : యాదగిరిగారూ, ఇది చాలా సింపుల్ మ్యాటర్. అక్కడ చర్చ జరుగుతోంది..దాన్ని అక్కడే వదిలేసి రమ్మంటారా? I can not direct like that.

శ్రీ పి. యాదగిరి : ఆ స్టేట్‌మెంట్ ఇప్పించడానికే కదా మమ్మల్ని ఉదయం సస్పెండ్ చేసింది......

(ఈ దశలో శ్రీ ఎ.హెచ్. రజీ తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

MR. CHAIRMAN : I have seen your Adjournment Motion. But I have not allowed it.

SRI SYED ALTAF HYDER RAZVI : Sir, the problem is, counseling is going on for the Professional Courses.

MR. CHAIRMAN : A letter had already been sent to you on this.

SRI SYED ALTAF HYDER RAZVI : Sir, I need only two minutes. At the counseling centres students are in a state of shock. Their future is at stake. I need only two minutes to speak on that.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

శ్రీ పి. యాదగిరి : అఖిల పక్షం కమిటీ అయినా వేయండి.........

MR. CHAIRMAN: All of you kindly resume your seats. Now, we will take up Calling Attention. Minister for Agriculture...

## అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల అంశము
## రాష్ట్రంలోని రైతులకు 3 శాతం వడ్డీకి (పావలా వడ్డీకి) ఋణ సదుపాయం కల్పించే అంశం గురించి

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మూడు శాతం వడ్డీ రేటు (పావలా వడ్డీ ) చొప్పున రాష్ట్రంలోని రైతులకు రుణాల్ని సమకూర్చే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా సబబు అయిన వడ్డీ రేటు చొప్పున రైతులకు పరపతిని అందచేయడానికి ఈ క్రింది చర్యలు తీసుకున్నాయి......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

మ.12.40

పంట రుణాలపై వడ్డీ రేటును ...

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌ.సభ్యుల నుంచి అంతరాయం)

MR.CHAIRMAN: The concerned Minister is busy in the other House and as soon as he completes his business, he will come to this House and as desired by you and as assured by the Government, he will make a statement over the issue. Therefore, I request you to kindly try to understand the heavy schedule of the Ministers. I request you to please resume your seats.

శ్రీ దాడి వీరభద్రరావు : సభ పూర్తయ్యే లోపల దయచేసి మినిస్టరు గారిని రప్పించి, సమాధానం ఇప్పించాలని కోరుతున్నాను.

( అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అసెంబ్లీలో అయిన తర్వాత వస్తారని చెప్పారు కదా. Please don't try to dictate to the Chair. Please resume your seat.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మరొకసారి లీడరాఫ్ ద అపోజిషన్‌కు, మెంబర్సుకు అపీల్ చేస్తున్నాను. ఒక మినిస్టరు రెండు సభలలో ఏక కాలంలో రిప్లయ్ ఇవ్వడం సాధ్యం కాదు. దయచేసి అర్థం చేసుకోవాలి. అక్కడ చర్చ అయిన వెంటనే, మరుక్షణమే మీ నోటీసుకు తీసుకువస్తాము. ఇక్కడ స్టేట్‌మెంటు ఇప్పించి, డిస్కస్ చేయిస్తాము. అధ్యక్షా, పంట రుణాలపై వడ్డీ రేటును 2005 సంవత్సరంలో ఏడాదికి 9 శాతానికి తగ్గించడమయింది. 2005-06లో ...

(Interruptions)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : లక్ష రూపాయల రుణం వరకూ మరో 2 శాతం తగ్గించి, 7 శాతం వరకూ తగ్గించాము. మళ్లీ ...

శ్రీ పి. సుధాకర రెడ్డి : ఇదేవన్నా సినిమాయా, అక్కడా ఇక్కడా డబల్ యాక్షన్‌లాగా చెయ్యడానికి?

MR.CHAIRMAN: As I have already told you, you please try to understand the seriousness of the Government. As already assured by the Government, the moment the discussion is over in the other House, the Minister concerned will turn-up here and will give his reply. It is our responsibility to respect the other House also.

శ్రీ పి. యాదగిరి : అఖిల పక్ష కమిటీ వేయిస్తారా? హౌసు అయ్యే లోపల స్టేట్‌మెంటిప్పిస్తారా?

శ్రీ పి. సుధాకర రెడ్డి : మీ రామారావు గారిలాగా సినిమాలో 4 పాత్రలు ఒకేసారి చేస్తారా?

MR.CHAIRMAN: మీరు ఒకటి అని అదే జరగాలంటే, మిస్టర్ యాదగిరీ, please resume your seat.

శ్రీ పి. యాదగిరి : శాసన సభ్యులు దెబ్బలు తిన్నారండీ. సభా హక్కులను కాపాడాలి.

MR.CHAIRMAN: The Government has made very clear. You should try to understand the situation. Certain things should not go on record. Please resume your seats.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : పంట రుణాలపై 1-4-2006 నుండి 3 లక్షల రూపాయల వరకూ ఏడాదికి 2 శాతం వడ్డీ ఇస్తున్నాము. కాంగ్రెసు ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేక, గౌరవనీయులు రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో, సహకార బ్యాంకుల్లో అప్పులు తీసుకునే రైతుకు 6 శాతం చొప్పన వడ్డీ సబ్సిడీ ఇచ్చి, కేవలం 5 శాతం వడ్డీతో రుణాలందిస్తున్నారు. ఇంతేకాకుండా ప్రధాన మంత్రి గారి ప్యాకేజి ద్వారా రాష్ట్రంలో 16 జిల్లాలలో రుణ భారానికి గురవుతున్న రైతుల కోసం జులై 1, 2006 నాటికి గడువు మీరిన వడ్డీ మాఫీ చేయడమవుతున్నది. అందులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లిస్తున్నాము. సభ్యులు అడిగినట్లు ఈ 3 శాతం వడ్డీతో రైతుకు రుణాలు ఇప్పించడానికి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వ సంకల్పం. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారి దృష్టికి తెచ్చారు. ఇటీవలనే జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

(తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు, తదుపరి ట్రెజరీ బెంచీల నుంచి గౌ. సభ్యులు లేచి పరస్పరం ఉద్దేశిస్తూ ఒకేసారి మాట్లాడటానికి ప్రయత్నించారు. )

శ్రీ దాడి వీరభద్రరావు : క్వశ్చన్ అవర్ అయిన తర్వాత మినిస్టరు గారితో స్టేట్‌మెంటు ఇప్పిస్తామంటున్నారు. మంత్రి గారు శాసన సభలో ఉన్నారని, అక్కడ అయిన తర్వాత ఇక్కడకు తీసుకువస్తామని అన్నారు.

ఛైర్మన్ : మీరు లేచి మాట్లాడుతున్నపుడు కూడా వాళ్లు నిలబడతారా?

( అంతవరకూ నిలబడిన గౌ.సభ్యులు తమ స్థానాలలో కూర్చున్నారు.)
మ . 12 . 50

శ్రీ డి . వీరభద్ర రావు : సార్, క్వశ్చనవర్ ఐపోయిన తరువాత మంత్రిగారితో స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని కమిట్ అయ్యారు . క్వశ్చనవర్ ఐపోయింది . శాసనసభలో హోం మినిస్టరుగారు వున్నారు కాబట్టి ఐపోయిన తరువాత చెప్పిస్తామని అగ్రికల్చర్ మినిస్టరుగారు చెప్పారు . మీరు కూడా అదే చెప్పారు . సభ్యుల తాలూకు ఆందోళన , ఒకవేళ ఈరోజు వాయిదా వేసే పరిస్థితి లేకుండా ఈరోజు వచ్చేట్టు చేయాలని మిమ్ములను డిమాండ్ చేస్తున్నాను . మరికొంతసేపు ఆలస్యం అయినా కూడా ఆ సభ ఐపోయిన తరువాత తప్పకుండా ఇక్కడకు వచ్చి సమాధానం చెప్పించేవిధంగా చేయాలని మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను . దానికి దయచేసి హామీ ఇవ్వండి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : వూహా జనితమైనవి మనం సభలో మాట్లాడుకోవడం కరక్టు కాదు . ఇప్పుడు వాళ్లు మమ్ములను సస్పెండ్ చేశారు, చేశారు అంటారు, క్వశ్చనవర్ వరకే ఎందుకు చేశాము ? అది ఐపోయిన తరువాత మళ్లీ ఇక్కడ చర్చ జరగాలనే ఉద్దేశ్యంతో చేశాము . స్పీకరుగారి దగ్గరకు వెళ్లి అక్కడ ఆపండి, ఇక్కడకు 1 . 30 లోపల పంపండి అని అడగలేము . నా రిక్వెస్ట్ ఏమిటంటే టైంలో పూర్తయితే తప్పకుండా చేస్తాము . ఉన్న వాస్తవాలు, పరిస్థితులను అర్థం చేసుకోవాలి తప్ప జరుపుతారా లేదా చేస్తారా లేదా అని సభను స్థంభింపజేయడం కరక్టు కాదు . నా అపీల్ ఎవరినీ ఎవాయిడ్ చేయాల్సిన అవసరం లేదు . ఒక రోజు రెండు రోజులా మీరు ఎంత టైం డిస్కస్ చేద్దామంటే తప్పకుండా చేద్దాము . ఒక నిర్ణయం తీసుకుందాము . రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని పోవడంలో ఏ రకమైన ఇబ్బందులు కలుగకుండా ఉండడానికి , అందరి హక్కులు రక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . We are prepared to go.

MR.CHAIRMAN: That is enough. అక్కడ అయిన తరువాత, చర్చ ముగిసిన తరువాత రిప్లయి ఇచ్చిన తరువాత హోం మినిస్టరుగారు ఇక్కడవకు వస్తారనే అన్నారు . I can understand. అది అయిన తరువాత ఇక్కడకు వస్తారు అంటే ఎన్ని నిముషాలకు ఎన్ని సెకండ్స్‌కు వస్తారు అంటే ఇది బాగుందా ?

శ్రీ డి . వీరభద్ర రావు : మేము నిముషాలు, సెకండ్లు అడగడం లేదు .

మిస్టర్ ఛైర్మన్ : గవర్నమెంట్ సోబర్‌గా వచ్చింది . మేము స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని అన్నారు . కొంత అటు ఇటు జరుగుతుంది . The Government has very categorically assured. Don't put everything on record. I request you to please resume your seats.

శ్రీ డి . వీరభద్ర రావు : మంత్రిగారు ఇక్కడకు రాలేకపోతే ముఖ్యమంత్రిగారు చెప్పడానికి అవకాశం ఉందా ?

మిస్టర్ ఛైర్మన్ : అది కూడా కాదు . మైక్రో ఇరిగేషన్ ఉంది . అది కూడా టేకప్ చేయాలంటూ మీరే వచ్చి అడిగారు . ఈ రోజు పోస్ట్ కావాలంటే చేశాను . అది కూడా కాకుండా చేస్తే ఎట్లా ? దేవేందర్ రెడ్డిగారూ I am here to hear you. Please cooperate with the Chair.

శ్రీ ఎన్ .రఘువీరా రెడ్డి : రైతాంగానికి సంబంధించి .........

శ్రీ దేవేందర్ రెడ్డి :సార్, శుక్రవారం సభను వాయిదా వేసేప్పుడు ప్రశ్నోత్తరాలు ఈరోజుకు వాయిదా వేస్తామని గవర్నమెంట్ చెప్పింది .

మిస్టర్ ఛైర్మన్ : ఏమీ లేదు . యు ఆర్ డీవియేటింగ్.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : సార్, తమరిద్వారా అపోజిషన్ లీడర్‌తో, తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సిలతో నా అపీల్ ,ముఖ్యమైన అంశంపైన ఇప్పుడు చర్చ జరుగుతున్నది . రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందజేయడం చాలా ముఖ్యమైన చర్చ . దీనితో మరొక రకమైన అభిప్రాయం బయటకు పోయే ప్రమాదం ఉంది . ప్రధానమైన చర్చ జరుగుతున్నపుడు అడ్డుకోవడం సరైనది కాదు . కన్సరన్ మినిస్టరే కాదు . ముఖ్యమంత్రిగారు కూడా ఓబుళాపురంకు సంబంధించిన చర్చలో పాల్గొనడానికి ముఖ్యమంత్రిగారు ఇక్కడకు వచ్చారు . ముఖ్యమంత్రిగారు వచ్చి రిప్లయి ఇస్తారు . మా సిన్సియారిటీ అర్థం చేసుకోండి . ఎవాయిడ్ చేయాలనే ఉద్దేశ్యం కానే కాదు . పావలా వడ్డీకి అడిగారు . సభ్యులు ఆసక్తికరమైన ప్రశ్న వేసినపుడు అవకాశం ఇవ్వడం ధర్మం . స్టేట్‌మెంట్ చేశాను . సభ్యులకు అవకాశం ఇవ్వండి . దానిపై ఏమన్నా క్లారిఫికేషన్ కావాలంటే ఇస్తాను .

శ్రీ డి . వీరభద్ర రావు : అధ్యక్షా, అవసరమైనతే ముఖ్యమంత్రిగారితో స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని అన్నారు . హోంమినిస్టరుగారు ఈ రోజు సమావేశంలో సమాధానం ఇస్తే సరే . లేకపోతే రేపు క్వశ్చనవర్ తరువాత ముఖ్యమంత్రిగారిని తెప్పించి సమాధానం ఇప్పిస్తారా ?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : తప్పకుండా . ముఖ్యమంత్రిగారికి చెబుతాము . రిక్వెస్ట్ చేస్తాము . ఓబుళాపురం విషయంలో మీకు ఏదైతే అనుమానం ఉందో ముఖ్యమంత్రిగారితోనే రిప్లయి ఇప్పించడానికి తీసుకుని వస్తాము .

శ్రీ జి . తిప్పేస్వామి : అధ్యక్షా, రైతుల సమస్యలలో మరీ ఇది చాలా ప్రధానమైన అంశం . తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించే కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం చేసింది . గతంలో ఉన్న ప్రభుత్వంలో, సరైన వర్షపాతం లేక రైతు అనేక అవస్థలు పడుతుంటే మన ప్రియతమ నాయకులు డా వైస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక శాశ్వత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర రైతాంగానికి అందించడం జరిగింది . అందులో భాగంగా ప్రప్రథమంగా కరంటు చార్జీలు రు . 12 వందల కోట్లు బకాయి లను రద్దు చేయడమే కాకుండా ప్రతి సంవత్సరం రు 4, 500 కోట్లు విలువచేసే కరంటు రైతాంగానికి ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది . ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రు . 1 . 5 లక్షల లోపల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది . ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళా గ్రూపులకు భారతదేశంలోని ఏ రాష్ట్రంలోను లేనివిధంగా మన రాష్ట్రంలో పావలా వడ్డీకి వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారికి దక్కుతుంది . ఈ ముఖ్యమంత్రిగారు మహిళలకే కాకుండా రైతులకు సంబంధించి భూ అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్ఆర్‌జిపి ఉపాధి హామీ పథకం ద్వారా భూ అభివృద్ధి చేసి గ్రామాలలో ఇందిరమ్మ చెరువులు పథకం క్రింద సారవంతమైన భూమిగా చేయడం కోసం ఉచితంగా ట్రాక్టర్లు ఇచ్చి కూలీలకు కూలీ ఇచ్చి ప్రభుత్వం తరఫున భూమి అభివృద్ధి చేసే కార్యక్రమం రైతాంగం కోసం తీసుకున్నారు . ఒక లక్ష కోట్ల ధనంతో ఒక కోటి ఎకరాలకు నీరందించే బ్రహ్మాండమైన, మహత్తరమైన పథకానికి భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ముఖ్యమంత్రి డా . వై స్ రాజశేఖర రెడ్డిగారు తీసుకుని వస్తున్న విషయం మనకు తెలుసు . కేంద్రప్రభుత్వంపైన వత్తిడి తెచ్చి ప్రధానమంత్రి ప్యాకేజ్ మనకు తెచ్చి మనదేశానికి దాదాపు రు . 1900 కోట్లు వస్తే మన రాష్ట్రానికి రు . 999 కోట్లు తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది . రాష్ట్రంలో ఈ పరిస్థితి ఉంటే కేంద్రంలో వున్న యుపిఏ ప్రభుత్వం సోనియాగాంధీగారి నాయకత్వంలో రైతుల పట్ల ప్రత్యేకమైన అభిమానంతో గతంలో 12 శాతం కంటే ఎక్కువ వడ్డీ ఉన్నపుడు ఇప్పుడు 7 శాతం వడ్డీకే రైతాంగానికి అందిస్తున్న ఘనత కేంద్రంలో వున్న యుపిఏ ప్రభుత్వానికి దక్కుతుంది . మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు మహిళలకు పావలా వడ్డీకి రుణాలు ఇచ్చినవిధంగా రైతులను కూడా ఆదుకోడానికి పావలా వడ్డీకి ఇచ్చే విషయానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది .

మిస్టర్ ఛైర్మన్ : మీ స్టేట్‌మెంట్ మినిస్టరుగారి స్టేట్‌మెంట్ కంటే ఎక్కువ ఉంది .

శ్రీ జి . తిప్పేస్వామి : రైతాంగానికి ఆ విధంగా ఇవ్వాల్సిన అవసరం ఉంది . దానిపై మన ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకున్నారు . కేంద్రప్రభుత్వం పైన తీవ్రమైన వొత్తిడి తెచ్చి రాష్ట్ర రైతాంగానికి నాలుగు శాతం వడ్డీకి రుణాలు ఇచ్చి ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని సవినయంగా కోరుతున్నాను .

మ.1.00

MR.CHAIRMAN: I am allowing only the signatories. I will not allow other than the signatories because of shortage of time. I am going to call the signatories to Call Attention. I cannot allow others because other matters are also important. There is one

more matter posted under Call Attention. Only clarifications. Be specific. Yes, Durgesh Prasad.

SRI KANDULA LAXMI DURGESH PRASAD : Actually, I do not have any clarifications because the Minister has given a proper reply.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలోని ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి అనేకమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న మాట వాస్తవం . ఇందులో ముఖ్యంగా రైతాంగానికి సంబంధించి డ్వాక్రా మహిళలకు ఏ విధంగా అయితే పావలా వడ్డీకే రుణాలను ఇస్తున్నారో, అదే విధంగా రైతులకు కూడా పావలా వడ్డీకే రుణాలను ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అదే విధంగా 16 జిల్లాలకు రుణాలను అందించే ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ వుందని అన్నారు. ఈ 16 జిల్లాలకే కాకుండా, మిగతా జిల్లాలకు కూడా ఎక్స్‌టెండ్ చేసే అవకాశం వుందా ? ఆయా జిల్లాల ఎంపిక ఏ ప్రాతిపదిక మీద జరిగిందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో వున్న రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగంపై అత్యధికమైన శ్రద్ధ వహించి, రైతాంగం శ్రేయస్సు కోసం అహర్నిశలూ కృషి చేస్తూ, వారికి కావలసిన ఇన్‌పుట్స్‌ను ఇవ్వడంలో కాని, సహకార రంగంలో వారికి ఇవ్వవలసిన రుణ సౌకర్యాల కల్పన విషయంలో కాని ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారు.

నేను సూటిగా మీ ద్వారా మంత్రి గారిని అడిగేది ఏమంటే, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సహకార రంగం ద్వారా రైతాంగానికి ఎంత అమౌంట్ ఇచ్చారు, ఎంత వడ్డీకి ఇచ్చారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 3 సంవత్సరాలలో సహకార రంగం ద్వారా ఎన్ని వేల కోట్ల రూపాయలను ఇచ్చారు, ఎంత వడ్డీ తగ్గించారనేది తెలియజేయాలని కోరుతున్నాను. పావలా వడ్డీకే రుణాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్న తరుణంలో ఆ విషయం ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని కోరుతున్నాను. జాతీయ అభివృద్ధి మండలిలో కూడా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు పావలా వడ్డీకే వ్యవసాయ రుణాలను ఇవ్వాలని అడగడం జరిగింది.

ఈనాడు 70 శాతంగా వున్న రాష్ట్ర రైతాంగం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వ్యవసాయం చేస్తున్న సందర్భంలో మా ఉభయ గోదావరి జిల్లాలలో రైతాంగం ఎవరూ ముందుకు రావడం లేదు. మా ప్రాంతంలో రెండు పంటలకూ కలిపి 30 బస్తాలకు కాని, 25 బస్తాలకు కాని రైతాంగం కాని, రైతు కూలీలు కాని లీజుకు తీసుకోవడం జరుగుతోంది. ఈనాడు పెరిగిన కూలీ రేట్ల వల్ల వారందరూ కూడా ముందుకు రాని దయనీయమైన పరిస్థితులలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. పావలా వడ్డీకే రుణాలను ఇచ్చినట్లయితే, రైతాంగానికి కాస్తంత ఊరట కలుగుతుందని మనవి చేస్తూ, తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్ని వేల కోట్ల రూపాయలను ఇచ్చారు, ఎంత వడ్డీకి ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంత మొత్తాలను రుణాలకు ఎంత శాతం వడ్డీకి ఇచ్చారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.దిలీప్ కుమార్ : సర్, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రధానమంత్రి ప్యాకేజ్ వల్ల ఇప్పటి వరకూ ఏ ఏ జిల్లాలలో ఎన్ని రైతు కుటుంబాలకు ఏ మేరకు ప్రయోజనం కల్పించగలిగారు ? వడ్డీ

మాఫీలో రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు వడ్డీని మాఫీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందా ? సహకార బ్యాంకులు వడ్డీ మాఫీ విషయంలో బోగస్ క్లెయిమ్స్ పెట్టిన విషయం మీ దృష్టికి వచ్చిందా, వస్తే ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రైవేటు వడ్డీ వ్యాపారుల ఎక్స్‌ప్లాయిటేషన్ నుంచి రైతులను రక్షించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ వై.శివరామిరెడ్డి : సర్, మన ముఖ్యమంత్రి గారు రైతులకు ఉపయోగపడే ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారు. కాని గతంలో రైతుమిత్ర సంఘాలను స్టార్ట్ చేసినప్పటికీ ఇప్పటి వరకూ వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ఆ రైతు మిత్ర గ్రూపుల ద్వారా ఇందిరా క్రాంతి పథం గ్రూపులకు పావలా వడ్డీకే ఏ మేరకు రుణాలను ఇస్తున్నారు ?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రైతులకు ఇచ్చే రుణాలు, వాటి పెంపు, వడ్డీ రేట్లు గురించి కొన్ని క్లారిఫికేషన్లను అడిగారు. 2003-04 సంవత్సరంలో సహకార బ్యాంకులు కాని, ఆర్.ఆర్.బి.లు కాని, కమర్షియల్ బ్యాంకులు కాని, ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ నుంచి కాని మొత్తం అప్పు పొందిన రైతులు 59 లక్షల మంది. భారత ప్రభుత్వం కూడా దీనిని డబుల్ చేయాలి, ప్రతి రైతుకు రుణం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల 2006-07 నాటికి దానిని క్రమంగా పెంచుకుంటూ వస్తూ 84 లక్షల మంది రైతులకు అప్పులను ఇప్పించాము. ఈ సంవత్సరం మరొక 5 లక్షల మంది కొత్త రైతులకు అప్పులు ఇప్పించబోతున్నాము. దాని అర్థం, 3 సంవత్సరాల క్రితం 59 లక్షల మంది రైతులకు మాత్రమే అప్పులు ఇప్పించి వుంటే, ఇప్పుడు 89 లక్షల మంది రైతులకు ఈ రాష్ట్రంలో అప్పులను ఇప్పించే విధంగా చర్యలను తీసుకుంటున్నాము.

తరువాత, 2003-04లో ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్, సహకార బ్యాంకులు, ఇంకా అన్ని బ్యాంకుల ద్వారా రైతులకు అందించిన రుణాలు రు.9000 కోట్లు మాత్రమే అయితే, 2006-07 సంవత్సరంలో రు.19,343 కోట్లను అప్పుగా ఇప్పించగలిగాము. ఈ సంవత్సరం రు.22,650 కోట్లను రైతులకు రుణాలుగా ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. భారతదేశంలో అన్ని రాష్ట్రాలకూ కూడా, బ్యాంకుల ద్వారా ఇచ్చే అప్పు రెట్టింపు కావాలని అన్నారు. భారత దేశంలో ఒక్క ఆంధ్రదేశంలోనే రెట్టింపు కంటే ఎక్కువగా అప్పులు ఇప్పించిన రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రమని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

అదే కాకుండా ఈ ఆర్ ఎన్ జి ద్వారా రుణాలను అందించాలి. కౌలు రైతులు ఎక్కువగా వున్నారు. ప్రత్యేకంగా డెల్టా ఏరియాలో రైతుల కంటే కౌలు రైతులే ఎక్కువమంది వున్నారు. వారికి కూడా రుణాలు ఇప్పించాలని మా ఆలోచన. వారికి కూడా ఆర్ ఎన్ జి గ్రూప్స్ ద్వారా ప్రత్యేకంగా టెనెంట్ ఫార్మర్స్‌తో గ్రూప్స్ ఏర్పాటు చేయించి ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము. బ్యాంకులు ప్రస్తుతం వున్న ఆర్ ఎన్ జి గ్రూప్స్ ద్వారా, లేదా హోమోజినస్ గ్రూపుల ద్వారా రుణాలను ఇప్పించాలనుకుంటున్నాము. పెద్ద రైతులు, చిన్న రైతులు, లేక టెనెంట్స్ వున్నారు, అప్పు తీసుకున్న వారు వున్నారు, కొన్ని ప్రాబ్లమ్స్ వున్నాయి. అందుచేత రాబోయే రోజులలో ప్రతి టెనెంట్‌కు రుణాలను ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము.

వడ్డీ మాఫీ కేవలం 16 జిల్లాలకు మాత్రమే వుంది, మిగతా జిల్లాలకు ఇప్పించే అవకాశం వుందా అని అంటున్నారు. ఇది ప్రధానమంత్రి గారి ప్యాకేజ్. కేవలం ఎక్కడైతే ఆత్మహత్యలు ఎక్కువగా జరిగిన జిల్లాలు

వున్నాయో, ఆ జిల్లాలను 16 జిల్లాలుగా గుర్తించడం జరిగింది, వాటికి ఈ ప్యాకేజ్‌ను ఇవ్వడం జరిగింది. మిగిలిన జిల్లాలకు ఇది వర్తించదు అనేది ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.10

ఇందిర క్రాంతి పథకాల గ్రూపుల ద్వారా మూడు శాతం వడ్డీతో రు.3,100 కోట్లు గత సంవత్సరం ఇచ్చాము. ఈ సంవత్సరం రు.7,000 కోట్లు ఈపథకానికి పావలా వడ్డీతో రుణాలు ఇప్పించే చర్యలు తీసుకుంటున్నాము. ఇందులో సగానికిపైగా వ్యవసాయం కోసం ఈడబ్బును వినియోగించుకుంటున్నారని సర్వే ద్వారా తేలింది. అది గమనించవలసిన అవసరం ఉంది. ప్రైవేట్ లోన్స్‌వారు చాలా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారనీ, వడ్డీ ఎక్కువగా ఉంటుందనీ దానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు రోశయ్యగారి అధ్యక్షతన సబ్ కమిటి వేశారు. సదరు సబ్ కమిటి రిపోర్ట్ వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటాము. గతంలో 14,15 శాతం ఉన్న వడ్డీ రేటు 7 శాతానికి తగ్గించారు. గౌరవ ముఖ్యమంత్రిగారు తనే స్వయంగా ఒక రైతుగా కేంద్ర ప్రభుత్వంతో గట్టిగా ఈ విషయంలో మాట్లాడి ప్రయత్నం చేస్తున్నారు. ఎన్.డి.సి., మీటింగ్‌లో కూడా మాట్లాడారు. 31వ తేదీ ఈ రాష్ట్రానికి ప్రధానమంత్రి వస్తామన్నారు. ఈ రాష్ట్రంలో వ్యవసాయం మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ఇక్కడి విషయాలు తెలుసుకోవాలి. ఆహార భద్రతకు ముప్పు వస్తోంది. ఇక్కడ బాగా పొటెన్షియాలిటి ఉన్న రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం కాబట్టి , దానిని గుర్తించారు. మరొకసారి ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారిని కోరడం జరుగుతుంది. పావలావడ్డీతో రుణాలు రైతులకు అందేవరకూ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అది సాధ్యం అయితే కేవలం వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుంది.

MR.CHAIRMAN: Let us take up the issue listed under Call Attention.

## 2. ఎం.పి.టి.సి. అసోసియేషన్ డిమాండ్స్ గురించి

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, అసెంబ్లీ సమావేశం పూర్తయిందట.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డిః ఇందులో రెండూ ఉన్నాయి. రెండూ కలిపి చెబుతాను. డెవల్యూషన్ పవర్స్ గురించి మాట్లాడుతున్నాము. ఇప్పటికి 10 సబ్జక్ట్స్ మీద మేము మ్యాపింగ్ చేయడం జరిగింది. జిల్లా పరిషత్తుకు ఎంతవరకు? పంచాయితీలకు ఎంతవరకూ మొదలైన వాటి మీద మొత్తం 10 సబ్జక్ట్స్ ఇప్పుడు తీసుకోవడం జరిగింది. అవి Agriculture, Agricultural Extension, Animal Husbandry, Dairying, Poultry, Fisheries, Rural Development, Drinking Water, Health and Sanitation. ఈ 10 సబ్జక్ట్స్ మీద మ్యాపింగ్ జరిగింది. సి.ఎస్., ఆధ్వర్యంలో మిగతా డిపార్ట్‌మెంట్స్ శెక్రటరీలతో మాట్లాడి గతంలో మాదిరిగా కేవలం డిపార్ట్‌మెంట్స్‌వరకూ కన్‌ఫైన్ కాకుండా ప్రజలకు అందాలనే ఉద్దేశ్యంతో విధులు, నిధులను ఇవ్వాలనీ, అన్నీ చేయాలనే ఉద్దేశ్యంతో చీఫ్ శెక్రటరి ఆధ్వర్యంలో డిస్‌కషన్ జరుగుతుంది. వీటికి నిధులు ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఎంతవరకూ అనేది జరుగుతుంది. నేను చెప్పేదేమంటే, 10,15 రోజుల్లో ఇది పూర్తవుతుంది. ఇది క్యాబినెట్‌కు వెళుతుంది. రెండవ దానికి సంబంధించి, మండల పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గాల అధ్యక్షులు కొన్ని డిమాండ్స్ ఇచ్చారు.

1) 10 శాఖల విషయంలో స్థానిక సంస్థలకు అధికారాల అప్పగింతపై 73వ రాజ్యాంగ సవరణను అమలుపరచడానికి అంగీకరించడమయింది.

2) గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణను పటిష్టపరచడానికి, రెవెన్యూ పరిపాలక వ్యవస్థను పునరుజ్జీవింపచేయడానికి వీలుగా, గ్రామస్థాయిలో పరిపాలనను పటిష్టపరచడానికై రెవెన్యూ కార్యదర్శుల వ్యవస్థను ప్రవేశపెట్టడమయింది.

3) ఇసుక వేలంలోని ప్రస్తుత విధానాన్ని కొనసాగించి, ఇసుక వేలం ద్వారా లభించినరాబడిని స్థానిక సంస్థలకు కేటాయించడం.

4) మండల ప్రజాపరిషత్తు (ఎంపిపి) స్థాయిలని 3 (మూడు) స్థాయి సంఘాలను కొనసాగించడానికి అంగీకరించడమయింది. ఎంపిపి అధ్యక్షుడు స్థాయి సంఘాల ఛైర్మన్‌నుగా ఉంటారు.

5) 2007-08 బడ్జటులో అవసరమయిన కేటాయింపులు చేసిన తర్వాత 2007, ఏప్రిల్ 1వ తేదీ నుండి చెల్లించదగిన విధంగా ఎంపిటిసిలందరికి నెలకు రూ.750ల పారితోషికం చెల్లించడానికి అంగీకరించడమయింది.

6) ఎంపిటిసిలకు ప్రొటోకాల్‌ను పాటించడంపై జారీ అయిన ప్రస్తుత ఆదేశాలను ఖచ్చితంగా అమలుపరచడానికి అంగీకరించడమయింది.

7) వృద్ధులకు, వితంతువులకు, శారీరక వికలాంగులకు పింఛనుల మంజూరు కోసం వినతిపత్రాలపై సంతకం చేసి, వాటి వాస్తవికతను ధృవీకరించడానికి ఎంపిటిసిలకు లేదా సర్పంచులకు వీలు కల్పించడానికై అవసరమైన ఆదేశాలను జారీ చేయడం.

8) ఇందిరమ్మ గ్రామ కమిటీల సభ్యులుగా ఎంపిటిసిలను నామినేటు చేయడానికి అంగీకరించడమయింది.

9) వ్యవసాయ మార్కెటు కమిటీలలో గౌరవసభ్యులుగా నామినేట్ చేయడానికి అంగీకరించడమయింది.

10) ఎంపిపికి ఆర్థిక సంఘం నిధుల కేటాయింపును పెంచవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరడానికి అంగీకరించడమయింది.

11) జిల్లా కలెక్టరుగాని, లేదా సిఇఓ.,గాని ఎంపిటిసిలందరికి గుర్తింపు కార్డులను జారీ చేయడానికి అంగీకరించడమయింది.

12) ఏపిఏఆర్‌డి.,లో ఎంపిటిసిలకు శిక్షణ ఇవ్వడానికి అంగీకరించడమయింది.

13) మిగిలిన 9 జిల్లాలకు కూడా ఎపిఆర్ఇజిఎస్.,ని వర్తింపచేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరడానికి అంగీకరించడమయింది.

14) మండల స్థాయిలో బహిరంగ సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షులకు తగినప్రాముఖ్యతను ఇవ్వడం

15) పంచాయతీరాజ్ ఛాంబరును పునరుద్ధరించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించడ మయింది.

అంగీకరించిన 15 డిమాండ్లలో, 2వ,5వ,8వ డిమాండ్ల విషయంలో వరుసగా 30.12.2006 తేదీగల రెవెన్యూ (విఎ-1) శాఖ ఎం.ఎస్.నెం1950 జిఓ.23.5.2007 తేదీగల పిఆర్ఆర్‌డి., (మండలాలు-11-ఎ)శాఖ ఎం.ఎస్.నెం॥224 జి.ఓ.8.3.2007తేదీగల పిఆర్ఆర్‌డి.,(ఆర్.డబ్ల్యు.ఎస్.111) శాఖ ఎంఎస్‌నెం.67 జీఓ., ద్వారా ఉత్తర్వులు జారీచేయడమయింది. అంగీకరించిన మిగిలిన 12 డిమాండ్ల విషయంలో చర్య, ఆయా శాఖలు అవసరమైన ఉత్తర్వులు జారీ చేసేందుకు ప్రాసెసులోఉంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: కాల్ అటెన్షన్ కాదు. రెండూ కలిపినా నేను కలవదలచుకోలేదు. తమరిని గందరగోళం చేయను. 1993 రాజీవ్‌గాంధి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, 73,74 అమెండ్‌మెంట్స్ అయ్యాయి. చాలా లోతుగా చర్చించి అందులో లీనమై ఈ మార్పు చేస్తే మంచిదని పంచాయితీరాజ్ సిస్టం తీసుకువచ్చారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు సమరసింహారెడ్డిగారు 1993లో మూవ్ చేశారు. ఒక సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. తరువాత 10 సంవత్సరాలు టిడిపి., మళ్లీ వై.ఎస్. ఆర్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలయింది. అప్పుడు చాలా ఆత్మీయంగా రాజీవ్‌గాంధిగారు 73,74వ అమెండ్‌మెంట్ అమలు జరిపించి ఆధికారాలు క్రిందివరకూ బదిలీ చేస్తామని పదే పదే చెబుతూ వచ్చారు. ఎవరు ఆపు చేస్తున్నట్లు, వారి, వీరి హయాంలో అధికారాల బదలాయింపు పూర్తిగా జరగలేదు. రాజ్యాంగబద్ధంగా గ్యారెంటి ఇచ్చిన తరువాత 29 అధికారాలు ఇవ్వడానికి మనకు ఏమి అభ్యంతరం? మళ్లీ క్యాబినెట్ అంటున్నారు. వీలయినంతత్వరగా, దీనిని పెంచే పద్ధతి చేయాలి. పంచాయితీరాజ్ సిస్టంని స్ట్రెంగ్తెన్ చేయాలి. అధికారాల బదలాయింపు జరగాలి. దానికి తక్షణం, ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి, ఎంత త్వరగా అయితే అంత త్వరగా, 29 అధికారాలు బదిలీ చేసి వారి చేతులు కడుక్కోమని చెప్పలేదు. పై నుండి గవర్నెన్స్ చేయడానికి ప్రయత్నం చేయాలి. వారి అధికారాలు వారికి ఇస్తే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది. అలా ఇవ్వకుండా, సంవత్సరాల తరబడి 1993లో పాసయిన చట్టానికి 2007లో ఆలోచన చేస్తున్నాము. ఇది దురదృష్టం.

మ. 1.20

ఇప్పటికైనా సరే, త్వరగా అధికారాలు బదలాయింపు చేయడానికి మీరు తక్షణమే ఏమి చర్యలు తీసుకొంటారు? ఎమ్.పి.టి.సి.లు అడగాలంటే చాలా ప్రశ్నలు ఉంటాయి. అందులో ఇన్‌వాల్వు కావడం లేదు. డైరెక్టుగా అన్సర్ చేయిస్తే బాగుంటుంది. లేకపోతే దేనికీ సమాధానం రాదు.

మిస్టర్ ఛైర్మన్ :- ఎందుకు రాదు? I am only concerned with this. I am calling the persons who are the signatories.

శ్రీ రేవంత్‌రెడ్డి :-అధ్యక్షా, 6.12.2006న 15 సమస్యలపై ఒక అగ్రిమెంట్‌కి వస్తే, ఇప్పటి వరకు ప్రభుత్వానికి మూడు సమస్యలకు పరిష్కారానికి గాను ఏడు నెలలకు పైగా పట్టింది. ఇంకా 12 సమస్యల పరిష్కారానికి ఇంకెంత సమయం కావాలి. ఈ రోజు గ్రామాల్లో ఎక్కడైనా కానీ ఎమ్.పి.టి.సి.లు, మండల ప్రెసిడెంట్, మండల ఉపాధ్యక్షుల ఎన్నికల గురించిన సమావేశానికి కూర్చో పెడుతున్నారే తప్ప, మిగతా ఏ రకమైన అభివృద్ధి కార్యక్రమాలకు, అధికారుల పర్యటనలకు సంబంధించిన కార్యక్రమాలకు, ఇతరత్రా అధికార కార్యక్రమాలకు ఎటువంటి ఇన్‌ఫర్మేషన్ వారికి పంపించడం లేదు. మూడు నెలలకు ఒకసారి మండల జనరల్ బాడీ మీటింగ్‌కి వస్తే, మళ్లీ మూడు నెలలకు వచ్చే జనరల్‌బాడీ సమావేశానికి తప్ప మరో కార్యక్రమానికి పిలవడం లేదు. ముఖ్యంగా ప్రొటోకాల్ జి.ఓ. అమలు చేయాల్సి ఉన్నా దాన్ని అమలు చేయడం లేదు. ఒక సభ్యుడు ఎన్నుకోబడేది జీత భత్యాల కోసం కాదు. ప్రజలకు సేవ చేయడానికి , ప్రజల సమస్యలను పరిష్కరించడాని అని తెలియజేస్తున్నాను. ఈ సమస్యను ప్రభుత్వం ప్రక్కన పెట్టింది. దీన్ని యిమీడియట్‌గా అమలు చేయాలి. అధికారులకు అవకాశం ఇవ్వవచ్చు. కానీ, ప్రభుత్వం వీటని పట్టించుకోకుండా, రూ.750 ల జీతాన్ని పెంచి, ఇటువంటి ఒకటో, రెండో సమస్యల పరిష్కరించి, మిగతా వాటిని ప్రక్కన పెడుతోంది.

ఎమ్.పి.టి.సి.లను గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేట్లు చూడాలి. ఎప్పటిలోపు, ఏ ఏ చర్యలు తీసుకొంటారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ :- స్థానిక సంస్థల్లో 5 అంచల విధానం చాలా నిర్వీర్యమయింది. దానిని పటిష్టం చేయాల్సిన అవసరం చాలా ఉంది. 73,74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఎమ్.పి.టి.సి.లుగా ఎన్నికైన వ్యక్తులు వీరు. కానీ వీరు అలంకార ప్రాయంగా కూర్చొంటున్నారు. స్థానికంగా ఉన్న శాసనసభ్యుల యొక్కఆదేశాల మేరకు ఎమ్.డి.ఓ. లందరూ పనిచేస్తున్నారు. ఒక ఎమ్.పి.పి. కంట్రోల్‌లో లేని పరిస్థితులు ఉన్నాయి. ఇది వరకు ఎమ్.పి.పి. ఎమ్.డి.ఓ.ని శాసించే విధంగా ఉండేవారు. ఎమ్.డి.ఓ.ల కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు పంపించడం వల్ల ఎమ్.డి.ఓ. ఎమ్.పిపి.కి కొంచెం భయభక్తులతో, కనుసన్నలలో పనిచేసే పరిస్థితి ఉండేది. ఎమ్.డి.ఓ.లందరూ శాసనసభ్యుల చూట్టూ తిరిగే పరిస్థితులు కనబడుతున్నాయి. ఆ విధంగా నిర్వీర్యమౌతున్నాయి. కేంద్రం నుండి వస్తున్న నిధులన్నీ కూడా ఇందిరమ్మ పథకానికి మళ్లించడం వల్ల, జనరల్ ఫండ్ క్రింద ఉన్న అరకొర నిధులు వేరే విధంగా వెళుతున్నాయి. మీ ద్వారా ప్రభుత్వం వారిని అడిగేదేమంటే, అక్కడ మండల ప్రెసిడెంట్‌లకు సరైన గౌరవం, అక్కడ స్థానికంగా బలం చేకూర్చే విధంగా ఏమైనా చర్యలు తీసుకొంటారా. కేంద్రం నుండి వచ్చే నిధులను, స్థానిక సంస్థలకు వారి ద్వారా ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావు గారు మట్లాడుతూ, ఇవన్నీ ఎప్పుడు మీరు ఇస్తారని అడిగారు. ఈ విషయంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలను ఏర్పాటు చేయడాన్ని బట్టే ఈ ప్రభుత్వం విధానం, ఈ అంశంలో ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్ధమౌతుంది. సి.ఎస్. గారి ఆధ్వర్యంలో ఉన్న కమిటి సెక్రెటరీలతో చర్చిస్తోంది. ఏ శాఖ నుండి ఎంత డబ్బు తీయాలి, ఎంత అలాట్ చేయాలి, నిర్దిష్టంగా ఉండాలనే ఉద్దేశ్యంతో, ఆ ప్రయత్నం చేస్తున్నారు. అది అవుతుంది. ఒక 15, 20 రోజులు or at the most one month లో అవుతంది. అది అయిన వెంటనే క్యాబినెట్‌లో పెట్టి ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- ఈ స్వాతంత్ర్య దినోత్సవ తేదీకి రావచ్చా.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :-రేవంత్ రెడ్డి గారు చాలా ఆవేదన వ్యక్తం చేశారు. మీరు 9 సంవత్సరాలపాటు అధికారంలోఉన్నారు.28 జి.ఓ.లు ఇస్యూ చేశారు. ఒక్క జి.ఓ. కూడా చెల్లుబాటులో లేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత, మా ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ గ్రామాల్లో ఇళ్లు సెలక్షన్ చేయడానికి పంచాయితీ అధ్యక్షులకు అవకాశం ఇచ్చారు. పెన్షన్స్‌లో వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే మండల అధ్యక్షులు కానీయండి, ఎమ్.పిటిసి లకు కానీయండి, ప్రొటోకాల్ విషయంలో అన్ని రకాలుగా ఐడెంటిటీ కార్డ్స్ ఇచ్చి, ప్రొటోకాల్ ప్రకారంగా వారి స్థానం వారికి ఇవ్వాలనే విధంగా ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 9 సంవత్సరాల్లో ఈ పెద్ద మనుషులు ఏమయ్యారు. నోడల్ వ్యవస్థను భ్రష్టు పట్టించి, అధ్యక్షులను నామ మాత్రంగా చేశారు. ఈ రోజు ప్రొటోకాల్ విషయంలో.....

(అంతరాయం)

మీరు చేయలేదు. మేము చేస్తున్నామని చెపుతున్నాను. పువ్వాడ నాగేశ్వరరావు గారు, ఎమ్.ఐ.ఎమ్. పార్టీ ల వారు మాట్లాడితే అనుకోవచ్చు. కానీ 9 సంవత్సరాల పాటు పరిపాలన చేసి, పంచాయితీ వ్యవస్తను అస్థవ్యస్థంగా, నిర్వీర్యం చేసిన మీరు మాట్లాడితే ఎట్లా.

(అంతరాయం)

శ్రీ పొగాకు యాదగిరిరెడ్డి :- మీరు అధికారంలో ఉండి ఆ విధంగా మాట్లాడితే ఎట్లా.

శ్రీ జే.సి. దివాకరరెడ్డి :- ఆ రోజు ఆ విధంగా చేశారు, నేడు మేము ఈ విధంగా చేస్తున్నామని చెపుతున్నాము.

(ఆంతంరాయం)

శ్రీ రేవంత్‌రెడ్డి :- పంచాయితీ రాజ్ పాఠశాలకు సంభందించి మీరు అధికారాలు ఇస్తున్నామని అంటున్నారు. సర్వీస్ కండీషన్స్ అవి ఫైనల్ చేసేప్పుడు మాతో సంప్రదించాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN : Now Discussion on the Demands given by the MPTC Members' Association. You are deviating. Please take your seat Rudra Raju Garu.

( అంతరాయం)

శ్రీ జే.సి.దివాకరరెడ్డి :- మంచి విషయాలు వారు చెపితే దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ గిడుగు రుద్రరాజు :-అధ్యక్షా, 73,74 రాజ్యాంగ సవరణలు రాజీవ్ గాంధీ గారు తీసుకు వచ్చారు.

(INTERRUPTIONS FROM SRI LAXMINARAYANA)

MR.CHAIRMAN : Laxminarayana Garu, you have not signed. Why you have not signed? The House is discussing important matters. Rudra Raju Garu, please complete soon.

శ్రీ గిడుగు రుద్రరాజు :-అధ్యక్షా, కాంగ్రేస్ పార్టీ స్థానిక సంస్థల నిధుల, విధుల గురించి గానీ, స్థానిక సంస్థల స్వపరిపాలన కానీ, పైకి తీసుకురావాలనే దృక్పదం కాంగ్రేస్ పార్టీకి ఉందని సభ దృష్టికి తీసుకు వచ్చాను. గౌరవ మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. నిన్న మంత్రిగారు తూర్పుగోదావరి జిల్లాలో స్థానిక సంస్థలకు సంబంధించిన చాలా విషయాలు చెప్పారు. ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకొన్న ఎమ్.పి.టి.సి. జడ్‌పి.టి.సి. కౌన్సిలర్స్ గురించి ప్రస్తావించారు. ఇసుక సినరేజీలకు సంబంధించి ఆక్షన్స్ జరుగుతున్నాయి. దాని ద్వారా పెద్దమొత్తంలో సొమ్ము జిల్లా పరిషత్‌లకు వస్తున్నది. ఆ సొమ్ము మొత్తాన్ని జిల్లా పరిషత్‌లకు, ఎమ్.పి.పి.లకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా ఎస్‌జెఆర్‌పై ఫండ్సు, గతంలో ఉన్నటువంటి పరిస్థితులు వివిధ జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలోనే సెంట్రల్ గవర్నమెంటు పెట్టిన స్కీమ్ విధానం మన మధ్య ఉన్న ఆల్టర్‌నేటివ్ అదే గ్రామీణ స్థాయిలో క్షేత్ర స్థాయిలో ఎంపిటిసి, జడ్‌పి వర్క్స్ ఏదైనా తమరి ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా 750 రూపాయలు గౌరవ వేతనం ఎంపిటిసిలకు ఇచ్చింది ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు, మిత్రులు చాలా సీనియర్ సభ్యులు మాట్లాడారు. ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి చిత్తశుద్ధి వున్నది. గత మూడు పర్యాయాలు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి వారు ఏమి చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది కాబట్టి సుమారు 23 వేల మందికి గౌరవ వేతనం ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, సినరేజి యాక్షన్‌కు ఎందుకు ఆందోళన చెందుతున్నారో నాకు అయితే అర్థం కావడం లేదు. గతంలో ఏ రేషియో ప్రకారం ఇచ్చామో, అదే రేషియో ఇప్పుడు కంటిన్యూ అవుతుంది 25:50:25 కంటిన్యూ చేశాము. రేషియోలో మార్పు లేదు. కేవలం మార్పు జిల్లాపరిషత్తు చైర్మన్ ఆక్షన్ నిర్వహించే వారు. ఇవాళ జాయింట్ కలక్టర్ చైర్మన్‌గా ఆక్షన్ నిర్వహిస్తున్నారు. ప్రధానంగా మరి వేరే ఆందోళన చెందవలసిన అవసరం లేదు. సినరేజి చార్జీ జిల్లా పరిషత్తులకు వెళ్లవలసింది వెళ్లిపోతుంది, మండలానికి పోవలసి మండలానకి పోతుంది, పంచాయితీలకు వెళ్లవలసింది పంచాయితీలకు వెళుతుందని మనవిచేస్తున్నాను. కొన్ని జిల్లాలో ఎన్‌ఆర్‌ఇపి మాట వాస్తవం . ముఖ్యమంత్రిగారితోసంప్రదించి వెసులుబాటు అన్వేషిస్తామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, అసెంబ్లీలో చర్చ అర్థాంతరంగా ఆగిపోయింది. మీ డైరక్షన్ ప్రకారం, ముఖ్యమంత్రిగారు చర్చలో పాల్గొంటారు, చర్చలో సంబందిత మంత్రి కూడా పాల్గొంటారు.

MR.CHAIRMAN: Paper is deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రము

## Notifications issued regarding the Delimitation of Parliamentary and Assembly Constituencies in the State

"A copy in each of the Notifications issued in Order Nos.37 and 46, General Administration Department, dated 22nd January, 2007 and 31st May, 2007 respectively regarding the Delimitation of Parliamentary and Assembly Constituencies in the State, as required under Section 10(3) of the Delimitation Act, 2002."

MR.CHAIRMAN: Now, Short Discussion on the "Micro Irrigation in the context of G.O.Ms.No.34.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు మధ్యాహ్నము 1.30 అయినది ఇప్పుడు డిస్కషన్ కూడా అయ్యే సరికి కనీసం 2,3 గంటలుతీసుకున్నా ఎటువంటి అభ్యంతరం మాకు లేదు. చర్చకు పర్మిషన్ ఇవ్వండి ముఖ్యమంత్రిగారు పార్టిసిపేట్ చేస్తారు.

MR.CHAIRMAN: Yes, we have already crossed 1.30 p.m. Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 1.35 p.m. to meet again at 10.00 a.m. çÜVæü Tuesday, the 24th July, 2007.)